

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290




ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 119 గురువారం 27 - 08 - 2026 పేజీలు : 08 వెల : 4

## తెలంగాణ వేదికగా ‘ఖేలో ఇండియా యూత్ గేమ్స్’

- హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ వేదికలుగా క్రీడాపోటీల నిర్వహణ
- రూ.22 కోట్లు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- దేశం నలుమూలల నుంచి 6వేలకు పైగా క్రీడాకారులు పాల్గొనే అవకాశం
- తెలంగాణకు అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- నేడు యువ క్రీడాకారులతో వర్చువల్‌గా మాట్లాడనున్న ప్రధాని నరేంద్రమోదీ




**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 26 :** భారతదేశ యువశక్తికి సరైన క్రీడా సదుపాయాలను, అవసరమైన ప్రోత్సాహాన్ని కల్పించి.. వారిలోని శక్తిసామర్థ్యాలకు పదును పెట్టడంతోపాటుగా వారికి క్రీడా రంగంలో ఉజ్వలమైన భవిష్యత్తును అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోంది. అందుకోసం గత 12 ఏళ్లుగా వివిధ కార్యక్రమాలతోపాటు పథకాలను తీసుకొచ్చింది.‘ఖేలో ఇండియా’ కార్యక్రమం ద్వారా.. దేశంలోని యువ క్రీడాశక్తిని ప్రోత్సహించేందుకు దేశ వ్యాప్తంగా.. ‘ఖేలో ఇండియా యూత్ గేమ్స్’, ‘ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్’, ‘ఖేలో ఇండియా పారా గేమ్స్’, ‘ఖేలో ఇండియా వింటర్ గేమ్స్’, ‘ఖేలో ఇండియా బీచ్ గేమ్స్’, ‘ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్’, ‘ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్’ వంటి క్రీడా పోటీల నిర్వహణ ద్వారా క్రీడాకారులు తమలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను, తమలోని నైపుణ్యాన్ని

- మిగతా 2 లో



## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోంది

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోంది
- కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే.. రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది: హరీశ్ రావు
- పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను అమ్మేస్తున్నారని ఆరోపణ
- లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొంటున్నారని మండిపాటు

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 26 :** నాడు కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమ కేంద్రంగా సాగితే, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన భూముల వ్యాపారం కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత

- మిగతా 2 లో

## ‘సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు’




- కుమార్తె సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమన్న కొండా మురళి
- తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- ఆమెకు మాట్లాడే స్వాతంత్ర్యం ఉందని వ్యాఖ్య
- గాంధీ కుటుంబంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని వెల్లడి

## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ

- మానవతాసాయం చేస్తామని హామీ
- నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు
- 105 మంది భారతీయులు సహా 384 మంది పర్యాటకులు గల్లంతు
- సహాయక చర్యలు ముమ్మరం



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 26 :** పొరుగు దేశం నేపాల్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. రసువా ప్రాంతంలోని భోటే కోశీ నదిలో బుధవారం ఆకస్మికంగా సంభవించిన వరదల కారణంగా

- మిగతా 2 లో

## నేపాల్‌లో వరద బీభత్సం



- 105 మంది భారతీయులు గల్లంతు!
- ప్రమాదంలో 8 మంది మృతి, భద్రతా సిబ్బందితో సహా వందల మంది గల్లంతు
- టిబెట్ నుంచి పోటెత్తిన వరదతో నేపాల్‌లో జల ప్రళయం
- ఉత్తర నేపాల్‌లో ఉగ్రరూపం దాల్చిన భోటేకోశీ నది
- సరిహద్దులోని గ్రామాలు, వంతెనలు, జల విద్యుత్ కేంద్రాలు ధ్వంసం
- నేపాలీ సైన్యంతో సహాయక చర్యలు, పలు జిల్లాలకు హైఅలర్ట్

**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 26 :** హిమాలయ దేశం నేపాల్‌లో మెరుపు వరదలు పెను విధ్వంసం సృష్టించాయి. టిబెట్ సరిహద్దు దిశ నుంచి ఉగ్రరూపం దాల్చి ప్రవహించిన భోటేకోశీ నది తీర ప్రాంతాలను ముంచెత్తింది. విపత్తులో ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి చెందగా, సుమారు 400 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో 105 మంది భారతీయులతో పాటు, 37 మంది ఎన్ఆర్ఐలు ఉన్నట్లు నేపాల్ టూరిజం బోర్డు వెల్లడించింది.

- మిగతా 2 లో



## లడఖ్‌లో ఆకాశంలో అద్భుతం

- ఇంద్రధనుస్సు రంగుల మేఘాలు!
- అరుదైన దృశ్యాలను కెమెరాలో బంధించిన యోగా టీచర్ ప్రేరణా దలాల్
- దీనిని సైన్స్‌లో ‘క్లౌడ్ ఇరిడెసెన్స్’ అని పిలుస్తారని వెల్లడి
- రెండు గంటలకు పైగా ఈ అద్భుత దృశ్యం కనువిందు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు, వీడియోలు

**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 26 :** లడఖ్ ఆకాశంలో ఒక అద్భుతమైన, అరుదైన దృశ్యం కనువిందు చేసింది. అక్కడి గగనతలంపై మేఘాలు గులాబీ, ఆకుపచ్చ,

- మిగతా 2 లో

## ఏఐతో మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉంది

- మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్
- ఏఐ పట్ల ప్రభుత్వాలు అప్రమత్తం కావాలన్న బిల్ గేట్స్
- కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని అంచనా
- ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 26 :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అంతర్జాతీయ సమాజానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రభుత్వాలు గనుక

- మిగతా 2 లో

## దేశంలో హెచ్1ఎన్1 విజృంభణ




- రోజంతా మాస్క్ ధరించాల్సిన అవసరం లేదంటున్న డాక్టర్లు
- రద్దీ, గాలి ప్రసరణ లేని ప్రదేశాల్లో మాస్క్ ధరించడం మంచిదని సూచన
- అనారోగ్యంగా ఉంటే ఇంట్లోనే ఉండటం ఉత్తమమని సలహా
- వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా

## పోలవరం వద్ద గోదావరికి పోటెత్తుతున్న వరద



- 48 గేట్లు ఎత్తివేత
- రెండు, మూడు రోజులుగా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు
- పోలవరం ప్రాజెక్ట్ కాఫర్ డ్యామ్ వద్ద 30.30 మీటర్లకు చేరుకున్న గోదావరి నీటిమట్టం
- 4.10 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్న అధికారులు

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 26 :** గత రెండు, మూడు రోజులుగా తెలంగాణతో పాటు ఎగువ ప్రాంతాలలో పడుతున్న భారీ వర్షాల వల్ల గోదావరి నదిలోకి వరద నీరు పోటెత్తుతుంది. ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి ప్రవాహం తీవ్రతరమైంది.

- మిగతా 2 లో

## తెలంగాణ జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అండ

- “హలో జర్నలిస్ట్.... చలో ఢిల్లీ” సమస్యల పరిష్కారానికై సంపూర్ణ మద్దతు
- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్
- తెలంగాణ యునైటెడ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే)కు సంపూర్ణ సహకారం



**హైదరాబాద్ సిటీ బ్యూరో, ఆగస్టు 27 (వార్త వేకువ) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంపూర్ణ మద్దతు, జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు నూటికి నూరుశాతం విడతలవారీగా సంక్షేమాన్ని అందిస్తుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ యూసఫ్ గూడాలోని తన నివాసంలో తెలంగాణ యునైటెడ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కమిటీ ప్రతినిధులు, తొలివార్త తెలుగు దినపత్రిక ఎడిటర్ లింగాల నరేందర్ గౌడ్, వార్తా వేకువ తెలుగు దినపత్రిక ఎడిటర్ ఆవనగంటి అనిల్ కుమార్, నేటి దర్శిని తెలుగు దినపత్రిక ఎడిటర్ కట్టా సత్యనారాయణ ప్రతినిధులు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) యూనియన్ ఆధ్వర్యంలో వచ్చే నెలలో 15, 16, 17 తేదీల్లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరగనున్న హలో జర్నలిస్ట్.... చలో ఢిల్లీ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ రాష్ట్ర కమిటీ పద్ధతులను క్షుణ్ణంగా అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వల్లాలా నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. పోరాడి తెలంగాణ సకలజనుల ఆకాంక్షను నెరవేరుస్తూ

- మిగతా 2 లో



## భయంకర కరవు పరిస్థితులు ఉన్నా ప్రభుత్వం స్పందించడం లేదు

- వైసీపీ అధినేత జగన్
- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని సవాల్ విసిరినా సమాధానం లేదన్న జగన్
- 28 జిల్లాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదయిందని ఆందోళన
- చంద్రబాబు మాటలు నమ్మి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 26 :** కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ

- మిగతా 2 లో

# సంపాదకీయం

## సహజ భాష

ఒంటరి మానవుడికి మాటతో పనిలేదు. కానీ మరో మనిషితో కలిసి సాగినప్పుడు మాటలాంటిదేదో కావాలి. చూపు, శబ్దం, చేతి కదలిక, ముఖ కవళిక-- ఇవన్నీ తొలి సంభాషణా సాధనాలై ఉండాలి. చిరునవ్వు, తల ఊపు, భయం, బిడియం, కన్నీరు, కన్నెర్ర-- వాటికి కొనసాగింపుగా మారివుండాలి. అయితే మనుషులు ప్రేమలో పడినప్పుడు అక్కరకొచ్చే మూగబాసలు, మూతివిరుపులది వేరే కథ. వేల ఏళ్ల పరిణామంలో మనుషులు గుంపులుగా పోగయినకొద్దీ, వారి అనుభవాలు విస్తరించిన కొద్దీ, సంకేతాలకు అందని సంక్లిష్టతలు అందులోకి వచ్చిచేరినకొద్దీ భాషలు రూపుదిద్దుకోవడం మొదలై ఉంటుంది. ఎక్కడి సమాజం అక్కడి భాషను, అందులోని పద సంపదను, దానిదైన వ్యక్తీకరణ రీతిని తీర్చిదిద్దుకున్నాయి. అయితే ఈ భాషకు లిపిని కూర్చుకున్నాక మానవ నాగరికత మహత్తరమైన మలుపు తిరిగింది. ఒక తరం సంపాదించిన సమస్త వివేక సారాన్ని మరో తరానికి బదిలీ చేయడం సులభమైపోయింది. భాష అనేది మానవుడి అడుగుజాడ. వేల ఏళ్ల నాగరికతకు సజీవ సాక్ష్యం. భాష మనిషిని తన గతంతో పెనవేస్తుంది. అదే సమయంలో భవిష్యత్తును నిర్మించే సాధనంగానూ ఉపకరిస్తుంది. ప్రాచీన ప్రపంచంలో ఒకప్పుడు 30,000 నుంచి 75,000 భాషల వరకు ఉండేవని ఒక పరిశోధన తెలియజేస్తోంది. కానీ మనుషుల గుంపుల ఏకీకరణ జరిగినకొలదీ, సమాజాలు పెరిగినకొలదీ, రాజ్యాలు విస్తరించిన కొలదీ, ఎన్నో రాజకీయ ఆర్థిక, అణచివేత కారణాల వల్ల కొన్ని భాషలు పెరిగాయి, కొన్ని తరిగాయి, ఇంకొన్ని సమూలంగా అంతరించిపోయాయి. ప్రపంచంలో అది ఎంత చిన్న సమూహమైనా సరే దానికే ప్రత్యేకమైన ఒక భాషను మాట్లాడింది. అంతెందుకు, 19వ శతాబ్దం వరకూ ఠగ్గులు తమదైన రామసీ లేదా రామసీన అనే భాషను మాట్లాడేవారట. వీళ్లు యాత్రికులుగా వెళ్తున్న కాలిబాట ప్రయాణీకుల్లో కలిసిపోయి, వారి నమ్మకం సంపాదించి, సరైన క్షణంలో వాళ్లను చంపి సొమ్ములు ఎత్తుకుని పారిపోయేవారు. 'రామసీన ఆర్ ఎ వొకాబ్యులరీ ఆఫ్ ద పెక్యులర్ లాంగ్వేజ్ యూజ్డ్ బై ద ఠగ్స్' పేరుతో డబ్ల్యూ. హెచ్. స్లీమన్ అనే ఆంగ్లేయుడు 1836లో ఏకంగా ఒక పుస్తకం కూడా వెలువరించాడు. ఇప్పుడు ప్రపంచంలో 7,500 భాషలు మాత్రమే మిగిలి ఉన్నాయని అంచనా. కానీ ఇందులో కేవలం పది శాతం భాషల్లోనే సుమారు 90 శాతం ప్రపంచ జనాభా సంభాషిస్తోంది. దానికదే భాషలు ఎంత ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాయో తెలియజేస్తోంది. ఒక భాష అంతరిస్తే మాయమయ్యేది పదాలు కాదు, ఒక ప్రపంచ దృష్టికోణం. ఒక జాతి పాడుకున్న పాట ఇంకెవరికీ వినబడకపోవచ్చు. మరో ప్రాంతం చెప్పుకున్న కథ మరెవరికీ తెలియకపోవచ్చు. అయితే, ఈ సమస్య భాషకా, మనిషికా; అసలు సమస్యేనా అన్నది కొత్త డైలమా. ఆధునిక మానవుడు ఇప్పుడు విచిత్రమైన చౌరస్తాలో నిలబడివున్నాడు. ఇది చరిత్రలో ఎన్నడూ ఎదురవ్వని సందర్భం. భాషతోనే మానవ నాగరికత వర్ధిల్లింది. అయితే ఈ భాష అనే మేతను తింటూనే కృత్రిమ మేధ(ఏఐ) అనే బ్రహ్మరాక్షసి అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పుడున్న స్థితిలో ఈ భాషలను రూపొందించు కోవడానికి మనుషులు వేల ఏళ్లు తపస్సు చేశారు. కానీ నెలల వ్యవధిలోనే వీటన్నింటినీ ఒక్క పెట్టున ఏఐ మింగుతోంది. కృత్రిమ మేధకు మనుషులు బానిసలుగా మారి పోతారేమోననే భయాందోళనలను మహామహా టెక్‌పండితులే వ్యక్తపరుస్తున్నారు. ఈ స్థితిలో భాషలకు మించి ఏదైనా సామర్థ్యం మనుషులు సంపాదించుకుంటే తప్ప మనుగడ సాగించలేరని ఆధునిక తత్వవేత్త యువల్ నోవా హరారీ హెచ్చరిస్తున్నారు. ఇది ఇంకోరకంగా భాషల పూర్వయుగంలోకి మనుషులను తీసుకుపోనుందా? నాగరికతను మళ్లీ సున్నా నుంచి మొదలుపెట్టడమా లేక మరింత ఉత్కృష్ట స్థితిలోకి భాషను తీసుకుపోవడమా? కృత్రిమ మేధకు అందకుండా మనిషి ఇంకో మనిషితో చేయగలిగే సంభాషణ ఎలా ఉండగలదు? బహుశా అది ప్రేమరూపంలో ఉండొచ్చు, కరుణరూపంలో ఉండొచ్చు. కానీ వివేకం అంతరిస్తున్న కాలంలో, యుద్ధోన్మాదం పెరుగుతున్న యుగంలో అదే చాలా కష్టమైనదేమో! సరికొత్త 'అక్షరమాల'తో మొదలు పెట్టాల్సివుంటుందేమో!

# తెలంగాణ జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అండ



**మొదటిపేజీ తరువాయి -** పోరాడి సాధించుకున్న, తెలంగాణ ఉద్యమంలో మమేకమైనటువంటి తెలంగాణ జర్నలిస్టుల సమస్యలను ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. వృత్తినే జీవనాధారంగా పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని, తెలంగాణ యునైటెడ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఎంతోమంది నిరుపేద జర్నలిస్టులకు, నిరుపేద ప్రజానీకానికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ముఖ్యంగా ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ఆరోగ్య సంక్షేమ పథకాలను జర్నలిస్టులు, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై త్వరలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ ప్రతినిధులు, వివిధ తెలుగు దినపత్రికల విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## భయంకర కరవు పరిస్థితులు ఉన్నా ప్రభుత్వం స్పందించడం లేదు

**మొదటిపేజీ తరువాయి -** జరిపించాలని తమ పార్టీ విసిరిన సవాలుకు చంద్రబాబు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని ఆయన ఆరోపించారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కరవు భయంకరమైన పరిస్థితులకు దారితీసిందని, మొత్తం 28 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమతో పాటు కోస్తా ప్రాంతంలోనూ తీవ్రమైన అభద్రతా వాతావరణం నెలకొన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో కేవలం 52 శాతం వర్షపాతం మాత్రమే నమోదైందని, మొత్తం 688 మండలాలకు గానూ 625 మండలాల్లో తీవ్ర లోటు వర్షపాతం ఉందని వివరించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జులై నెలల్లో తక్కువ వర్షాలు పడతాయని తెలిసినప్పటికీ... పంటలకు నీళ్లిస్తామని ప్రభుత్వం ఆర్భాటం చేసిందని, వారి మాటలను నమ్మి ఎకరాకు రూ.15 వేలకు పైగా పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వర్షాలు లేక రైతాంగం సంక్షోభంలో కూరుకుపోతుంటే, నీటి విడుదల విషయంలో చంద్రబాబు ఏమాత్రం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టుల పట్ల కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. శ్రీశైలం జలాశయంలో ఉన్న నీటిని కరవుతో అల్లాడుతున్న రైతులకు అందించాల్సింది పోయి... తెలంగాణతో పోటీపడి విద్యుత్ ఉత్పత్తి కోసమే వినియోగించడం దారుణమన్నారు. అవకాశమున్నా పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు నీటిని విడుదల చేయడానికి చంద్రబాబుకు మనసు ఒప్పలేదని విమర్శించారు. సెప్టెంబర్ 15 తర్వాత వర్షాలు తగ్గుముఖం పడతాయని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో, రానున్న రోజుల్లో రాయలసీమకు నీరు ఎలా ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని నిలదీశారు.

## లడఖ్‌లో ఆకాశంలో అద్భుతం



**మొదటిపేజీ తరువాయి -** నీలం వంటి ఇంద్రధనస్సు వర్ణాలతో ప్రకాశవంతంగా మెరిశాయి. ఈ అసాధారణ దృగ్విషయాన్ని చూసి స్థానికులు, పర్యాటకులు ఆశ్చర్యచకితులయ్యారు. ఆ ప్రాంతంలో పర్యటిస్తున్న యోగా శిక్షకురాలు ప్రేరణా దలాల్ ఈ దృశ్యాన్ని తన కెమెరాలో బంధించి, ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. ఎత్తైన పర్వతాల నేపథ్యంలో గులాబీ, ఆకుపచ్చ, నీలం, ఊదా రంగుల్లో మెరుస్తున్న మేఘాల ఫొటోలు, వీడియోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. "లడఖ్ హిమానీనదాలపై డ్రోన్ షాట్ తీస్తుండగా ఇది నా కంటపడింది. ఆకాశంలో మేఘాలు ఇంద్రధనుస్సు రంగులను సంతరించుకున్నాయి. నేను చూస్తున్నాది నిజమో కాదో అని మొదట నాకే అర్థం కాలేదు" అని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అద్భుత దృశ్యం దాదాపు రెండు గంటలకు పైగా కొనసాగిందని, వివిధ పర్వత ప్రాంతాల నుంచి కూడా ఇది స్పష్టంగా కనిపించిందని ఆమె తెలిపారు. శాస్త్రీయ పరిభాషలో ఈ దృగ్విషయాన్ని "క్లౌడ్ ఇరిడెసెన్స్" లేదా "రెయిన్‌బో క్లౌడ్స్" అని పిలుస్తారు. మేఘాల్లోని చిన్న నీటి బిందువులు లేదా మంచు స్ఫటికాల ద్వారా సూర్యరశ్మి వక్రీభవనం చెందినప్పుడు కాంతి వేర్వేరు రంగులుగా విడిపోయి ఇలా కనిపిస్తుంది. ఇది సాధారణ ఇంద్రధనస్సులా కాకుండా, మేఘాల అంతర్భాగంలోనే ఏర్పడుతుంది. లడఖ్ సముద్ర మట్టానికి అత్యంత ఎత్తులో ఉండటం, అక్కడి గాలిలో స్వచ్ఛత ఎక్కువగా ఉండటం వల్ల ఇటువంటి దృశ్యాలు ఆవిష్కృతమవడానికి అనుకూల పరిస్థితులు ఉంటాయి. సామాజిక మాధ్యమాల్లో ఈ ఫొటోలు చూసిన కొందరు, వీటిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సృష్టించిందేమోనని సందేహం వ్యక్తం చేశారు. అయితే, ఫ్యాక్ట్ చెకర్లు ఈ చిత్రాలను పరిశీలించి అవి వాస్తవమైనవేనని ధృవీకరించారు. జన్‌స్కార్ సమీపంలో కూడా ఇలాంటి వర్ణరంజిత మేఘాలను వీక్షించామని పలువురు నెటిజన్లు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ అద్భుత దృశ్యాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# నేపాల్‌లో వరద బీభత్సం

**మొదటిపేజీ తరువాయి -** ఈ వరద ధాటికి పలు గ్రామాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఆరు ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టులు తీవ్రంగా దెబ్బతినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నేపాల్ సైన్యం హెలికాప్టర్లతో సహాయక చర్యలను ముమ్మరం చేసింది. టిబెట్ వైపు నుంచి ఒక్కసారిగా విరుచుకుపడిన భోటేకోశీ నది వరద ఉధృతి నేపాల్ ఉత్తర జిల్లాల్లో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కొండ లోయల గుండా బురద నీరు భారీ శబ్దంతో ముంచెత్తడంతో తీర ప్రాంత గ్రామాలు కొట్టుకుపోయాయి. నువాకోట్, ధాడింగ్ జిల్లాల నుంచి ఇప్పటివరకు ఎనిమిది మృతదేహాలను వెలికితీసినట్లు నేపాల్ పోలీసు ప్రతినిధి వెల్లడించారు. ఈ వరద తీవ్రతకు రసువా జిల్లాలో సహాయక చర్యల్లో ఉన్న 26 మంది నేపాల్ పోలీసులు, ఏడుగురు ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. అలాగే గల్లంతైన వారి కోసం నేపాల్ ఆర్మీ రంగంలోకి దిగింది. హెలికాప్టర్లు, విపత్తు నిర్వహణ బృందాలను ప్రభావిత ప్రాంతాలకు తరలించి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేశారు. భారీ వరద ప్రవాహంలో అనేక వాహనాలు, స్థానిక కస్టమ్స్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న విలువైన సరుకులు కొట్టుకుపోయాయి. ఇటీవల కొత్తగా నిర్మించిన ఒక వంతెన సైతం వరద ఉధృతికి కొట్టుకుపోయినట్లు రసువా కస్టమ్స్ అధికారులు వెల్లడించారు. వరద ధాటికి నేపాల్ విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమైంది. ఆరు ప్రధాన విద్యుత్ కేంద్రాలు, ట్రాన్స్‌మిషన్ లైన్లు దెబ్బతిన్నాయి. నేపాల్‌లోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందని నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకటించింది. పలు కీలక రహదారులు కొట్టుకుపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో మొత్తం 384 మంది పర్యాటకులు గల్లంతైనట్లు నేపాల్ టూరిజం బోర్డు అధికారికంగా ప్రకటించింది. వీరిలో 105 మంది భారతీయులు ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో మొత్తం 384 మంది ప్రయాణికుల ఆచూకీ లభించడం లేదు. వీరిలో 291 మంది విదేశీయులు కాగా, 93 మంది నేపాల్ పౌరులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. విదేశీయుల్లో అత్యధికంగా 105 మంది భారతీయ పర్యాటకులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గల్లంతైన వారి కోసం విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. ఈ వరద విపత్తు నేపథ్యంలో నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ అప్రమత్తమైంది. నదీ పరీవాహక ప్రాంతాలైన రసువా, నువాకోట్, ధాడింగ్, చిత్వాన్, గోర్ఖా జిల్లాల ప్రజలు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. ఈ వరదలకు రసువా పరిసరాల్లో కురిసిన వర్షపాతం కారణం కాదని నేపాల్ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఎగువన ఉన్న హిమానీనద సరస్సు ఒక్కసారిగా తెగిపోవడం వల్లే ఇంత భారీ ఎత్తున నీరు ముంచెత్తి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రస్తుతం వరద వల్ల జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను సేకరిస్తున్నారు.

## పోలవరం వద్ద గోదావరికి పోటెత్తుతున్న వరద

**మొదటిపేజీ తరువాయి -** ప్రాజెక్టు పరిధిలోని ఎగువ కాఫర్ డ్యామ్ వద్ద గోదావరి నీటిమట్టం 30.30 మీటర్లకు చేరుకోగా, స్పిల్ వే వద్ద నీటిమట్టం 30.20 మీటర్లుగా నమోదైంది. వరద నీటిని క్రమబద్ధీకరించేందుకు అధికారులు స్పిల్ వేకు చెందిన 48 గేట్లను ఎత్తివేసి, దిగువకు 4.10 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గోదావరి వరద ప్రభావంతో దేవీపట్నం మండలంలోని ప్రసిద్ధ గండిపోశమ్మ ఆలయాన్ని వరద నీరు చుట్టుముట్టింది. ఆలయ ప్రాంగణంలోని క్యూ లైన్లు, చుట్టుపక్కల ఉన్న దుకాణాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. పి.గొందూరు నుంచి నాగులపల్లి గ్రామాల మధ్య రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో అమ్మవారి ఆలయానికి వెళ్లే దారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. నదిలో నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున, పర్యాటకుల భద్రత దృష్ట్యా పాపికొండల విహారయాత్రకు వెళ్లే బోట్ల రాకపోకలను నిలిపివేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ

**మొదటిపేజీ తరువాయి -** పెను విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 100 మందికి పైగా భారతీయులతో సహా వందలాది మంది పర్యాటకులు గల్లంతయ్యారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్‌కు అండగా నిలుస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బుధవారం నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. "ఈ కష్టకాలంలో నేపాల్ సోదర సోదరీమణులకు భారత ప్రజలు తోడుగా ఉంటారు. సహాయక చర్యల కోసం మన బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి" అని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. నేపాల్ టూరిజం బోర్డు (ఎన్టీబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, ఈ వరదల్లో మొత్తం 384 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. వీరిలో 105 మంది భారతీయులు, 93 మంది నేపాల్ పౌరులు, మిగిలిన వారు విదేశీయులు ఉన్నారు. గల్లంతైన విదేశీయులలో యూకే, ఆస్ట్రేలియా, అమెరికా, మలేషియా, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ దేశాలకు చెందిన వారు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ సంఖ్య ప్రాథమికమైనదేనని, ట్రావెల్ ఏజెన్సీలు, స్థానిక అధికారులతో కలిసి వివరాలను ధ్రువీకరిస్తున్నామని ఎన్టీబీ స్పష్టం చేసింది. గల్లంతైన వారు తొమ్మిది వేర్వేరు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నేపాల్ పర్యటనకు వచ్చారని ప్రాథమిక సమాచారం. కాఠ్మండు టైమ్స్ కథనం ప్రకారం, ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు నిర్ధారణ అయింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు, సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. సమాచారం లేదా సహాయం కోసం పర్యాటకులు, వారి కుటుంబ సభ్యుల కోసం నేపాల్ టూరిజం బోర్డు పలు ఎమర్జెన్సీ నంబర్లను (1234, 1144, 9851289445) జారీ చేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని పర్యాటకులు ఆందోళన చెందవద్దని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది.

## ఏఐతో మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉంది



**మొదటిపేజీ తరువాయి -** త్వరితగతిన అప్రమత్తమై నిబంధనలు తీసుకురాకపోతే మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. గత సాంకేతిక విప్లవాలు ఉద్యోగ అవకాశాలను పెంచినప్పటికీ, ఏఐ విప్లవం మాత్రం అందుకు పూర్తి భిన్నమైనదని గేట్స్ స్పష్టం చేశారు. ఏఐ వల్ల అనేక ఉద్యోగాలు శాశ్వతంగా కనుమరుగైపోతాయని, కేవలం కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని తెలిపారు. ఏఐ కోడింగ్ సామర్థ్యాలు తనను ఎంతగానో ఆశ్చర్యపరిచాయని, నిపుణులైన మనుషుల కంటే మెరుగ్గా పనిచేస్తున్న ఈ సాంకేతికత వల్ల సమీప భవిష్యత్తులోనే ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ కంపెనీలు దీనివల్ల వచ్చే ముప్పును తక్కువ చేసి చూపిస్తున్నాయని, పెట్టుబడులు తగ్గిపోతాయనే భయంతో అసలు ఆందోళనలను బహిరంగంగా అంగీకరించడం లేదని విమర్శించారు. మనుషుల ఉపాధిని కాపాడేందుకు గేట్స్ కొన్ని సంచలనాత్మక ప్రతిపాదనలు చేశారు. ఏఐ, రోబోలను ఉపయోగిస్తూ మనుషులను ఉద్యోగాల నుంచి తొలగించే కంపెనీలపై ప్రత్యేక పన్ను విధించాలని, ఆ ఆదాయంతో ఉద్యోగాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని సూచించారు. అలాగే కొన్ని రంగాలను కేవలం "మనుషులకు మాత్రమే పరిమితం" చేయాలని ఉదాహరణకు వైద్యరంగంలో రోగికి వ్యాధి వివరాలు చెప్పడం లేదా కేర్ గివింగ్ వంటి బాధ్యతలను మనుషులే నిర్వహించేలా చట్టాలు తేవాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా, జీవాస్త్రాలు లేదా కొత్త రకం రసాయన ఆయుధాలను అభివృద్ధి చేసేందుకు ఏఐని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందంటూ హెచ్చరించారు. అణు ఆయుధాలు, అంతర్జాతీయ విమానయానానికి ఉన్నట్లే ఏఐ వినియోగం, నియంత్రణ కోసం ప్రపంచవ్యాప్తంగా కఠినమైన ఒప్పందాలు, పర్యవేక్షణ సంస్థలు ఏర్పాటు కావాలని సూచించారు.

# దేశంలో హెచ్1ఎన్1 విజృంభణ

**మొదటిపేజీ తరువాయి -** దేశంలోని పలు ప్రాంతాల్లో హెచ్1ఎన్1 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించాలా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రతి ఒక్కరూ రోజంతా మాస్క్ ధరించాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. రద్దీగా ఉండే మెట్రోలు, ఆసుపత్రులు, కిక్కిరిసిన వెయిటింగ్ రూమ్‌లు, గాలి ప్రసరణ సరిగా లేని ఇండోర్ ప్రాంతాల్లో మాస్క్ ఉపయోగించడం అదనపు రక్షణ అందిస్తుంది. ముఖ్యంగా జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలున్న వారు ఇతరులకు దూరంగా ఉండటంతో పాటు బయటకు వెళ్లాల్సి వస్తే మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. హెచ్1ఎన్1 శ్వాసకోశ కణాల ద్వారా వ్యాపిస్తుంది. అందువల్ల గాలి ప్రసరణ బాగా ఉండే ప్రదేశాలతో పోలిస్తే రద్దీగా, మూసి ఉన్న ప్రాంతాల్లో వైరస్ వ్యాప్తి ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్షణ కోసం సరైన విధంగా అమర్చిన ఎన్95 మాస్క్ ఉపయోగపడుతుంది. అయితే మాస్క్ ధరించడం మాత్రమే పూర్తి రక్షణ కాదని, అనారోగ్యంగా ఉన్నప్పుడు ఇంట్లోనే ఉండటం, గదుల్లో గాలి ప్రసరణ మెరుగుపరచడం, దగ్గు-తుమ్ముల సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వంటి చర్యలు కూడా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో ఉన్నవారు హెచ్1ఎన్1 విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్ర బలహీనత, నిరంతర అధిక జ్వరం, ఆక్సిజన్ స్థాయిలు పడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ప్రస్తుతం హెచ్1ఎన్1 కేసుల పెరుగుదల కొత్త మహమ్మారికి సంకేతం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భయపడకుండా పరిస్థితిని బట్టి మాస్క్, పరిశుభ్రత, గాలి ప్రసరణ వంటి జాగ్రత్తలను పాటించాలని సూచిస్తున్నారు.

## తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'




**మొదటిపేజీ తరువాయి -** ప్రదర్శించడానికి ఒక వేదికను ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు జరిగిన 24 ఎడిషన్ల 'ఖేలో ఇండియా ' పోటీల్లో దేశం నలుమూలల నుంచి 60 వేల మందికిపైగా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పరంపరలో భాగంగా.. ఈ ఏడాది జరగనున్న 8వ ఎడిషన్ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' ను తెలంగాణలో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ వేదికగా ఈ పోటీలను నిర్వహించనున్నారు. ఈ ఎడిషన్‌లో మొత్తం 25 క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఆతిథ్య రాష్ట్రమైన తెలంగాణ.. ఒక స్థానిక క్రీడను ప్రతిపాదించవచ్చు. దీంతో పాటుగా మరో కొత్త క్రీడను కూడా ఈ ఈవెంట్లో ఆడించనున్నారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 6వేల మంది క్రీడాకారులు పాల్గొంటారని అంచనా. ఈ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' నిర్వహణకోసం.. కేంద్ర ప్రభుత్వం రూ.22 కోట్లను విడుదల చేసింది. ఈ క్రీడా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఖేలో ఇండియా పథకం అడ్‌హక్ కమిటీ, స్టీరింగ్ కమిటీల సంయుక్త నిర్వహణలో నిర్వహించనున్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను తెలంగాణకు కేటాయించడం పట్ల.. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి, కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ధన్యవాదాలు తెలియజేశారు. భారత యువతలో అపారమైన క్రీడా ప్రతిభ ఉందని, వారికి తగిన క్రీడా సదుపాయాలు కల్పించడం, అవసరమైన ప్రోత్సాహాన్ని అందించడం, ప్రతిభను వెలితీయడంలో గత ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహించాయని విమర్శించారు. 'ఖేలో ఇండియా' స్కీమ్‌లో భాగంగా.. తెలంగాణలో కూడా దాదాపు రూ.30 కోట్లతో క్రీడా సదుపాయాల కల్పన జరిగిందని, అందులో రూ.11.5 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో సింథటిక్ ట్రాక్, సింథటిక్ టెన్నిస్ కోర్ట్, మహిళల కోసం ప్రత్యేక స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలను కల్పించారని, మరో రూ.18.5 కోట్లతో రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో క్రీడా సదుపాయాలను కల్పించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో 33 ఖేలో ఇండియా సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేషనల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద మరో రూ.8.5 కోట్లను తెలంగాణలో క్రీడాభివృద్ధికి ఖర్చు చేశామన్నారు.

## 'సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు'

**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి నేడు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై తన కుమార్తె కొండా సుస్మిత వ్యాఖ్యల నేపథ్యంలో, ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. సుస్మిత వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని కొండా మురళి స్పష్టం చేశారు. తాము 100 శాతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని, పార్టీ అధిష్ఠానం, గాంధీ కుటుంబంపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు. భట్టి విక్రమార్కను కలిసిన అనంతరం కొండా మురళి మాట్లాడుతూ.. "మా బిడ్డ వ్యాఖ్యలతో మాకు ఏం సంబంధం? మా బిడ్డకు స్వతంత్రంగా మాట్లాడే హక్కు ఉంది. ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. సుస్మితను ప్రశ్నించే హక్కు మాకు లేదు" అని అన్నారు. సుస్మిత తనకు తగ్గట్టుగా తాను ఉంటుందని, ఆమె చేసిన వ్యాఖ్యలపై తాము బాధ్యత వహించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో సుస్మిత వ్యాఖ్యలపై తాను భట్టి విక్రమార్కతో చర్చించలేదని మురళి తెలిపారు. ఓ బిల్లు విషయంలో ఆయన్ను కలిసినట్లు వెల్లడించారు. మంత్రి కొండా సురేఖ అందుబాటులో లేరంటూ జరుగుతున్న ప్రచారాన్ని కూడా ఆయన ఖండించారు. కాంగ్రెస్ పార్టీని వీడే ఆలోచన తమకు లేదని కొండా మురళి స్పష్టం చేశారు. 100 శాతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని, గాంధీ కుటుంబంపై సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళ్లిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాజకీయాల్లో ఎవరి నిర్ణయాలు వారికి ఉంటాయని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ వివాదానికి పరకాల అసెంబ్లీ నియోజకవర్గం టికెట్ అంశం కేంద్రంగా మారింది. ఇటీవల పరకాలలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. దీనిపై సుస్మిత తీవ్రంగా స్పందించారు. పరకాల టికెట్‌ను రేవూరికి ఎలా ఖరారు చేస్తారని ప్రశ్నించడంతోపాటు, టికెట్లను అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పే సీఎం.. పరకాల విషయంలో తానే నిర్ణయం ఎలా చెబుతారని నిలదీశారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై ఆమె చేసిన విమర్శలపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ స్పందించింది. ఈ వ్యవహారంపై మంత్రి కొండా సురేఖకు వివరణ కోరుతూ నోటీసు జారీ చేసింది. కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని సురేఖ పార్టీకి వివరణ ఇచ్చారు. సుస్మిత వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని, వాటితో తనకు సంబంధం లేదని పేర్కొంటూ నోటీసును ఉపసంహరించుకోవాలని కోరారు. అయితే, దీనిపై సమగ్రంగా విచారించిన క్రమశిక్షణా కమిటీ కొండా సురేఖపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌కు నివేదిక సమర్పింది. దీనిపై అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని కమిటీ ఛైర్మన్ మల్లు రవి తెలిపారు.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోంది



**మొదటిపేజీ తరువాయి -** హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఈరోజు ఏర్పాటు చేసిన 22ఏ బాధితుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను విక్రయిస్తూ భావి తరాలకు కనీసం స్థలం కూడా లేకుండా చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. సామాన్య ప్రజల ఆస్తులనేమో 22ఏ నిషేధిత జాబితాలోకి నెడుతూ, ప్రభుత్వ భూములను మాత్రం ముఖ్యమంత్రి సోదరుల చేతుల్లోకి వెళ్లేలా చేస్తున్నారని విమర్శించారు. లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను పేదల వద్ద నుంచి లాక్కొని, కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఎప్పుడు 'హైడ్రా' వచ్చి ఇళ్లను కూలుస్తుందో, ఎప్పుడు 22ఏ పేరుతో తమ భూములను గుంజుకుంటారోనని ప్రజలు భయాందోళనలతో బతుకుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఎకరాలను, ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22ఏ జాబితాలో చేర్చిందని ఆరోపించారు. ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుతూ... జాబితా నుంచి భూములను తొలగించడానికి 30 శాతం వరకు కమీషన్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ 22ఏ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీస్తామని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ బ్రోకర్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దని, ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పూర్తిగా తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
గురువారం 27 - 08 - 2026

### డీప్‌సైడ్ బ్లాక్ కోసం కృషి చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి

## కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 26 (వార్త వేకువ) :** మణుగూరు సింగరేణి ఓసీ–2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణి సంస్థకు వచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకుని, ఎంతో కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హైదరాబాద్ లో ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణి పరిధిలోకి తీసుకురావడంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చూపిన ప్రత్యేక శ్రద్ధ, చొరవకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ని శాలువాతో ఘనంగా సత్కరించి, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి పవిత్ర ప్రసాదాన్ని అందజేశారు.మణుగూరు ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత కలిగిన సింగరేణి ఓసీ–2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణి సంస్థ పరిధిలోకి రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మరింత పెరగడంతో పాటు, కార్మికులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు. అదే విధంగా మణుగూరు, పినపాక నియోజకవర్గంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పారిశ్రామిక, ఆర్థిక మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిర్ణయం మరింత ఊతమిస్తుందని తెలిపారు.సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మణుగూరు ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభించేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. పినపాక నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ సహకారంతో మణుగూరు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# నియోజకవర్గానికి రూ.70 కోట్ల పంచాయతీరాజ్ నిధులు మంజూరు

### మంత్రి ధనసరి సీతక్క కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 26 (వార్త వేకువ) :** పినపాక నియోజకవర్గ అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా హెచ్ ఏ ఎం, లో రూ.70 కోట్ల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరాతో సహా), మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి (అనసూయ) సీతక్కకు పినపాక నియోజక వర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హృదయ పూర్వక కృతజ్ఞ తలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి,సీతక్కను, మర్యాద పూర్వకంగా కలిసిన, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రసాదాన్ని అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం పినపాక నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు, తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజక వర్గంలో రహదారులు, హై లెవెల్ బ్రిడ్జిలు, బీటీ రోడ్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ఈ రూ.70 కోట్ల నిధులు ఎంతో ఉపయోగ పడతాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు సులభంగా వెళ్లేందుకు, ప్రజలు వైద్య సేవల కోసం ఆసుపత్రులకు చేరుకునేందుకు, రైతులు తమ పంట లను మార్కెట్లకు తరలించేందుకు ఎంతో ప్రయోజనం కలుగు తుందని పేర్కొన్నారు.అలాగే వర్షాకాలంలో వాగులు, వంకలు పొంగిపొర్లిన సమయంలో రాకపోకలకు ఏర్పడే ఇబ్బందులు తగ్గి, అత్యవసర సమయాల్లో అంబులెన్సులు, ఇతర వాహనాలు సైతం సులభంగా రాకపోకలు సాగించే అవకాశం ఏర్పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు .పినపాక నియోజకవర్గ ప్రజల అవసరాలను గుర్తించి రూ.70 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు,తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రాబోయే రోజుల్లోనూ పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు.

## మైసిగండిలో ఘనంగా తీజ్ వేడుకలు



**కల్వకుర్తి నియోజకవర్గం,కడ్తాల్ ఆగష్టు 26(వార్త వేకువ) :** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో తీజ్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, పొల్యూషన్ బోర్డ్ మెంబర్ మెంబర్ బాలాజీ సింగ్ పాల్గొన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తీజ్ వేడుకలు ప్రకృతిని ఆరాధించే విశిష్టమైన పండుగని అన్నారు. గిరిజనులు సాంప్రదాయంగా ఈ పండుగను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను మూలాలను కాపాడతాయని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపరిరక్షణ లో గిరిజనుల సమాజం ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని వారి ప్రత్యేక ఆచారాలు పండుగలను మన సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతికలని పేర్కొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**కల్వకుర్తి నియోజకవర్గం ఆగష్టు 26 (వార్త వేకువ) :** ఎమ్మెల్యే శ్రీ కశిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.పార్టీలకతీతంగా అర్హులైన ప్రజలందరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అనారోగ్యంతో బాధపడుతున్న ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టాల్లో అండగా ఉండటమే తమ బాధ్యతని,కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి డి. రఘు రాములు, మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, సురేందర్ రెడ్డి, అవంచ నర్సింహారెడ్డి, రేణు రెడ్డి, శివకుమార్, శ్రీశైలం, వివిధ గ్రామాల, మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఆర్‌డబి డిఈ సరిత ఏఈ సాయికిరన్ లతో పెండింగ్ ఉన్న రోడ్లను తక్షణమే పూర్తిచేయాలని ఆదేశించారు.

## వేల్జాల్ లో ఘనంగా మిలాద్ ఉన్-నబి వేడుకలు



**రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి ఆగష్టు 26 (వార్త వేకువ) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని జామి మజీద్ కమిటీ అధ్యక్షులు ఎం.డి. సయిద్ గారి ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జయంతి నీ (మిలాద్ ఉన్ –నబి గా జరుపుకుంటారు) గ్రామంలో ముస్లిం యువకులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తు మహబు సుభని దర్గాలో పూలు సమర్పించు కొని ఫతేహాలు ఇచ్చారు. అనంతరం మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మస్జిద్ ఇమామ్ మహమ్మద్ ఇంతియాజ్ ఖాద్రి గారు మాట్లాడుతూ ప్రతి ముస్లింలు మహమ్మద్ ప్రవక్త ను గౌరవ బిరుదులతో పలుకుతారు. మహమ్మద్ ప్రవక్త పేరు ఉచ్చరించినప్పుడు గాని రాసినప్పుడు గాని తర్వాత గౌరవ బిరుదులతో పలుకుతారు మొహమ్మద్ ప్రవక్త పేరు ఉచ్చరించినప్పుడు తర్వాత సల్లల్లాహు అలైహి వసల్లం అని పలకాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అజీజ్, ఆరిఫ్, రషీద్, సుభాన్, నయుం, ఖాజమైనుద్దీన్, గౌస్, ఖదీర్, యూసుఫ్, రఫీక్ ,జాఫర్, ఖవిజానీ, రహీం, సైదులు, గౌస్, అఖిల్, అక్బర్, అలీమ్, జానీ, నఫీర్, చోటు, భయం ఖురోషి, రహీం ఖురోసి, హైమద్, అబ్దుల్ ఖయ్యూం, అసిఫ్, ఇమ్రాన్, సోహన్, సోహెల్, ఆఫ్టాబ్, భారీ, తదితరులు పాల్గొన్నారు.

## మద్దెలమ్మ దేవాలయంలో నూతన వినాయక,శివలింగ ప్రతిష్టాపన

### దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి





**చౌటుప్పల్,ఆగష్టు26 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని మణికంఠ నగర్ లో శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయంలో 10వ వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా గణపతి పూజ,అఖండ దీపారాధన,ధ్వజారోహణం,వరసిద్ధి వినాయక నందీశ్వర సహిత శివలింగ మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు.శివన నక్షత్ర యుక్త,తులా లగ్నమున యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట,పూర్ణాహుతి ఆశీర్వచనము మొదలగు కార్యక్రమాలు తదనంతరము తీర్థ ప్రసాద వితరణ జరిగింది.27న శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం నుండి అమ్మవారికి మహిళా భక్తులచి బోనాలతో బొడ్రాయి చుట్టూ తిరిగి మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించే కార్యక్రమం ఉంటుందని, అనంతరము అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం జరుపబడునని వివరించారు.ఈ కార్యక్రమం లో దేవస్థాన అధ్యక్షులు గుర్రం నరసింహ,కార్యదర్శి గోశిక అంజయ్య,చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు,మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు బడుగు ప్రకాష్,ఉపాధ్యక్షులు వనం రాజు,చిక్క నరహరి,సహాయ కార్యదర్శి కందగట్ల ఆనంద్,సుంకి రవికుమార్,గోశిక కరుణాకర్,పిల్లలమర్రి యాదగిరి,గోశిక భాస్కర్,కర్నాటి శ్రీనివాసులు,కడవేరు శంకరయ్య,రుద్ర యాదగిరి,కోడి వనిత,వనం జయశ్రీ,గడ్డం పద్మ శ్రీ,గోశిక సత్యనారాయణ,గోశిక రవి,గోషిక వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన
## మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**చౌటుప్పల్,ఆగష్టు26 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మండల పరిధి దామెర గ్రామంలోని బాలాజీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బాలగోని శివాని–ప్రవీణ్ గౌడ్ ల వివాహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కానుగు శేఖర్ గౌడ్,కౌన్సిలర్ ఉదరి యాదయ్య,పలువురు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నమాట ప్రకారం మూడో నెల పెన్షన్ అందజేత

### పంతంగి సర్పంచ్ కాకి శ్రీలత-సుందరయ్య




**చౌటుప్పల్,ఆగష్టు26 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన వృద్ధుడు బర్మ జంగయ్య కు ఇచ్చిన మాట విజయవంతంగా మూడోనెల పెన్షన్ గ్రామ సర్పంచ్ కాకి శ్రీలత–సుందరయ్య అందజేశారు.వయో వృద్ధుడైన జంగయ్య కు ప్రభుత్వం నుంచి పెన్షన్ మంజూరయ్యేంత వరకు ప్రతినెలకు రూ,1500 చొప్పున సర్పంచ్ స్వయంగా అందజేస్తూ మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు.

## పంతంగి గ్రామపంచాయతీకి ఫాగింగ్ మిషన్,లిక్విడ్ అందజేత

### దాత పల్లె రాంరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామ సర్పంచ్ కాకి శ్రీలత-సుందరయ్య

**చౌటుప్పల్,ఆగష్టు26 (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ పంచాయితీకి దేవలమ్మ నాగారం వాస్తవ్యులు పల్లె రాంరెడ్డి సుమారు రూ,85000/–విలువ చేసే ఫాగింగ్ మిషిన్ మరియు లిక్విడ్ ను గ్రామ సర్పంచ్ కాకి శ్రీలత–సుందరయ్య లకు అందజేశారు.గ్రామంలోని ప్రజలు దోమల వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని,దోమలను నివారించే మిషిన్ ను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దాత పల్లె రాంరెడ్డి కి గ్రామ ప్రజలు,గ్రామ పంచాయతీ పాలక వర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీని కంపెనీ ఉద్యోగులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

### చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్



**చౌటుప్పల్, ఆగష్టు26 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం గ్రామ పరిధిలోని శ్రీని కంపెనీ సమీపంలో కంపెనీ ఉద్యోగులకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని అన్నారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించి,విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది,కంపెనీ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంపెనీ ఉద్యోగుల చేత రోడ్డు భద్రత నియమాలు పాటించేలా ప్రతిజ్ఞ చేయించారు.

## నేటి ఉద్యోగ జేఏసీ మహా ధర్నాను విజయవంతం చేయండి

### బోయ రాములు జిల్లా అధ్యక్షులు,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం



**చౌటుప్పల్,ఆగష్టు26 (వార్త వేకువ) :** ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్లు,వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం నేడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు పిలుపునిచ్చారు.బుధవారం చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)పిలుపు మేరకు ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ధర్నా ప్రధాన డిమాండ్లు:** 1. పిఆర్సి ని వెంటనే అమలు చేయాలి 2. పెండింగ్ లో ఉన్న డిఎ లను వెంటనే విడుదల చేయాలి 3. కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్)విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్(ఒపీఎస్)విధానాన్ని అమలు చేయాలి 4. హెల్త్ కార్డులను పూర్తి స్థాయిలో అన్ని రిఫరల్ హాస్పిటల్స్ లలో అమలు చేయాలి 5. జీవో నెంబర్ 25 ని సవరించాలి 6. ప్రతి నెల రూ,2000 కోట్లు మంజూరు చేసి పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను చెల్లించాలి.మరిన్ని సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ మహా ధర్నాకు జిల్లాలోని ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్లు,వర్కర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఫోటో రైట్ అప్ 01 తుర్కపల్లి నూతన కమిటీ దృశ్యం

### తుర్కపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పెండెం రవి ఏకగ్రీవ ఎన్నిక



**తుర్కపల్లి, ఆగష్టు 26 (వార్త వేకువ):** తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశంలో తుర్కపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన పెండెం రవి(వార్త రిపోర్టర్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా ఆరే,నర్సింహులు(నవ తెలంగాణ) ఉపాధ్యక్షులుగా,అక్కారం కృష్ణ,కొండం నాగరాజు,ఆకుల శేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కొలనుపాక కొండల్(కనకరాజు–ప్రజాపక్షం) ప్రధాన కార్యదర్శి పులిగిల్ల స్వామి(ఆంధ్ర ప్రభ)కోశాధికారి ఎం.డి.చాంద్ పాషా, సహాయ కార్యదర్శులు గడిపె ఇంద్రయ్య,ఆకుల రాజుకుమార్. గౌరవ సలహాదారులు షేక్ బురాన్, ప్రచార కార్యదర్శి గా పుట్ట అంజనేయులు, సంయుక్త కార్యదర్శులుగా తునికి శ్రీనివాస్, కర్రె ఉపేందర్ గౌడ్,ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పెండెం రవి మాట్లాడుతూ విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,మండల ప్రజల సమస్యలను ప్రభుత్వాలు,అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు ఆదిమూలం సురేష్, బేతాల బాబు,ఆకుల నవీన్,పుట్ట కార్తీక్,కొత్తింటి సురేష్,సుంకి శివ లను ఎన్నుకున్నారు.

## ఆపదలో అండగా నిలిచిన స్నేహితులు

### రాకేష్ వైద్య చికిత్సకు రూ.11 వేల ఆర్థిక సహాయం

### యువకులపై పలువురు ప్రశంసలు కురిపించిన గ్రామస్తులు



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగష్టు 26 (వార్త వేకువ) :** ఆపదలో ఉన్న తమ స్నేహితుడికి అండగా నిలిచి గుట్ట లక్ష్మీపురం యువకులు మానవత్వాన్ని చాటుకున్నారు. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ శివారు గుట్ట లక్ష్మీపురం గ్రామానికి చెందిన మెండి రమేష్, ఆదిలక్ష్మి దంపతుల కుమారుడు మెండి రాకేష్ ఈ నెల 24న లక్ష్మీపురం నుంచి టేకులచెరువు వెళ్లే మార్గంలో జరిగిన ద్విచక్రవాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో రాకేష్ తలకు బలమైన గాయాలు కావడంతో తొలుత భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. అక్కడ మెరుగైన వైద్యం అవసరమని సూచించడంతో ఖమ్మంలోని మమత ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాకేష్‌కు శస్త్రచికిత్స చేయాల్సి ఉండటంతో సుమారు రూ.6 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాకేష్ స్నేహితులు, గుట్ట లక్ష్మీపురం యువకులు తమ వంతు సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. అందరూ కలిసి తమకు తోచినంత మొత్తాన్ని సమకూర్చి రూ.11,000 నగదును రాకేష్ తల్లికి అందజేశారు. ఆపద సమయంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన యువకుల ఔదార్యాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కారం బలరాం, మెండి సంతోష్, పాయం శేఖర్, కొమరం సంతోష్, కోరస సంతోష్, సున్నం రాము, మడకం శ్రీరామ్, ఎలబోయిన ఆది, గొగ్గలి సాయి కళ్యాణ్, కోరెం జంపు, తాటి యాలాద్రి, శెట్టిపెల్లి పెదబాబు తదితరులు పాల్గొని సహాయం అందించారు. "స్నేహం అంటే సంతోషంలోనే కాదు.. ఆపదలోనూ అండగా నిలవడం" అని నిరూపించిన గుట్ట లక్ష్మీపురం యువకులపై పలువురు ప్రశంసలు కురిపించారు.

## సర్వర్ మొరాయింపు..
## రేషన్ బియ్యం కోసం ఇరవెండి గ్రామస్తుల పడిగాపులు



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగష్టు 26 (వార్త వేకువ) :** తెలంగాణ ప్రభుత్వం 3 నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి ఇస్తున్న నేపథ్యంలో సర్వర్ పనిచేయక ఇరవెండి గ్రామ పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 30వ తేదీ వరకే గడువు అని చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ గుండి బాబురావు, ఉప సర్పంచ్ మహంకాళి రామారావు వెంటనే బూర్గంపహాడ్ డిప్యూటీ తహసీల్దార్ గారిని గ్రామానికి పిలిపించి రేషన్ షాపు వద్ద పరిస్థితిని చూపించారు. సర్వర్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, గడువు తేదీని పొడిగించే విధంగా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహసీల్దార్ హామీ ఇచ్చారు. ప్రతి అర్హుడికి బియ్యం అందే వరకు పంపిణీ ఆపవద్దని సర్పంచ్, ఉప సర్పంచ్ లు అధికారులను కోరారు.

# రిడ్జ్ స్కూల్‌లో ఘనంగా ముగిసిన సీబీఎస్ఈ సౌత్ జోన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్

**కర్నూల్ :** కర్నూలు లక్ష్మీపురంలోని రిడ్జ్ స్కూల్ వేదికగా ఆగస్టు 23 నుంచి 25 వరకు సీబీఎస్ఈ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ విజయవంతంగా నిర్వహించబడింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో దక్షిణ భారతదేశంలోని పలు పాఠశాలలకు చెందిన యువ ఆర్చర్లు రీకర్వ్, కాంపౌండ్, ఇండియన్ విభాగాల్లో అండర్ 14, అండర్ 17, అండర్ 19 వయస్సు విభాగాల్లో పోటీపడ్డారు.పోటీల్లో వ్యక్తిగత, టీమ్ విభాగాల్లో ఉత్కంఠభరితమైన పోటీలు జరిగాయి. యువ ఆర్చర్లు అత్యుత్తమ నైపుణ్యం, ఏకాగ్రత, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు.

వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతక విజేతలు వా

### రీకర్వ్

అండర్14 బాలురు: ఎస్. వి. నంద కిషోర్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్, ఈరోడ్.

అండర్17 బాలురు: చట్ల అక్షయ్ మహాదేవ్ గోమతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, నెల్లూరు.

అండర్19 బాలురు: ఎం. కౌశిక్ డీ.ఏ.వి. స్కూల్, అడంబక్కం, చెన్నై.

అండర్14 బాలికలు: మధునిషా ఎస్.ఎస్. ఎస్.ఎస్. విద్యా మందిర్ ఏ ఎస్టాన్సియా, వల్లంచెరి, చెన్నై.

అండర్17 బాలికలు: చెరుకూరి డాలీ శివాని డా. కెకెఆర్ గౌతమ్ ఇంటర్నేషనల్ స్కూల్, గుడవల్లి, విజయవాడ.

అండర్19 బాలికలు: జయ మిథిలాష్ణి కె. సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ స్కూల్, బెసెంట్ నగర్, చెన్నై.

### కాంపౌండ్

అండర్14 బాలురు: పుష్వంత్ కె. ది వెలమ్మల్ ఇంటర్నేషనల్ స్కూల్, పంచెట్టి, తిరువళ్లూరు.

అండర్17 బాలురు: భువన్ రామ్‌సిసారియా వెలమ్మల్ విద్యాశ్రమ్, అయనంబాక్కం, చెన్నై.

అండర్19 బాలురు: లోకేష్ కార్తిక్ జె.కె. విద్యా మందిర్ ఏ ఎస్టాన్సియా, వల్లంచెరి, చెన్నై.

అండర్14 బాలికలు: దీక్షిత ఎస్. ది ఎన్‌జీపీ స్కూల్, డా. ఎన్‌జీపీ నగర్, కోయంబత్తూరు.

అండర్17 బాలికలు: అబిసానా రాకేష్ కుమార్ చెన్నై పబ్లిక్ స్కూల్, తిరుమళిసై, చెన్నై.



అండర్19 బాలికలు: వీరవల్లి జోషిత మహర్షి విద్యా మందిర్, ఆర్.ఆర్. జిల్లా, హైదరాబాద్.

### ఇండియన్

అండర్14 బాలురు : కుదుపూడి అథర్వ బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్, మన్‌సూరాబాద్, హైదరాబాద్.

అండర్17 బాలురు : ముకుందన్ జె.ఐ. ది వెలమ్మల్ ఇంటర్నేషనల్ స్కూల్, పంచెట్టి, తిరువళ్లూరు.

అండర్19 బాలురు : వై. అజయ్ రెడ్డి బి.వి. బి.వి. రెడ్డి ఎస్.ఎస్. స్కూల్, సత్యనారాయణపురం, చిత్తూరు.

అండర్14 బాలికలు: కె. శ్రీనిధి ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఘట్కేసర్, రంగారెడ్డి.

అండర్17 బాలికలు : టి. అశ్వజ గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్, ఆర్.ఆర్. జిల్లా.

అండర్19 బాలికలు : టి.ఎస్. షానా మహర్షి విద్యాలయ్ మామ్‌దిర్.

టీమ్ విభాగాల్లో స్వర్ణ పతక విజేతలు

**రీకర్వ్ టీమ్:** అండర్14 బాలురు ప్రగతి సెంట్రల్ స్కూల్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్; అండర్17 బాలురు వలర్‌గేట్ విద్యాలయం, తిరుచెంగోడ్, నమక్కల్; అండర్19 బాలురు పావై విద్యాశ్రమ్, ఆర్. పులియంపట్టి, నమక్కల్; అండర్14 బాలికలు యువభారతి పబ్లిక్ స్కూల్, సోమయంపాళయం, కోయంబత్తూరు; అండర్19 బాలికలు స్లోకా ది హైదరాబాద్ వాల్డార్ఫ్ స్కూల్, హిమాయత్ నగర్.

**కాంపౌండ్ టీమ్:** అండర్14 బాలురు పీ.ఎస్.బీ.బీ. సీనియర్ సెకండరీ స్కూల్, కె.కె. నగర్, చెన్నై; అండర్17 బాలురు ఎవర్‌విన్




విద్యాశ్రమ్, కొలత్తూరు, చెన్నై; అండర్14 బాలికలు ది ఎన్‌జీపీ స్కూల్, డా. ఎన్‌జీపీ నగర్, కోయంబత్తూరు; అండర్19 బాలికలు ఏకేజీ పబ్లిక్ స్కూల్, పల్లికరణై, కాంచీపురం.

**ఇండియన్ టీమ్ :** అండర్14 బాలురు, అండర్17 బాలికలు బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్, మన్‌సూరాబాద్, హైదరాబాద్; అండర్17 బాలురు వెలమ్మల్ బోధి క్యాంపస్, తంజావూరు; అండర్19 బాలురు, బాలికలు యువభారతి పబ్లిక్ స్కూల్, సోమయంపాళయం, కోయంబత్తూరు; అండర్14 బాలికలు కేఎస్ఆర్ అక్షర అకాడమీ, తిరుచెంగోడ్.ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీలు, పతకాలను అందజేసి ఘనంగా సత్కరించారు.రవీంద్ర ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ జి.పుల్లయ్య విజేతలకు ట్రోఫీలు, పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిడ్జ్ స్కూల్ సీఈఓ గోపీనాథ్ గుడూరి, కో-సీఈఓ సౌమ్య గోపీనాథ్, ప్రిన్సిపల్ రాజ్‌కమల్ మాథ్యూస్ మరియు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.మూడు రోజుల పాటు యువ ఆర్చర్లు ప్రదర్శించిన నైపుణ్యం, క్రమశిక్షణ, ఏకాగ్రత, క్రీడా స్ఫూర్తిని ఈ సందర్భంగా అభినందించారు. ఛాంపియన్‌షిప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన అధికారులు, కోచ్‌లు, మేనేజర్లు, వాలంటీర్లు మరియు వివిధ ఆర్గనైజింగ్ కమిటీల సభ్యులందరికీ పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది.రిడ్జ్ స్కూల్‌లో సీబీఎస్ఈ సౌత్ జోన్× ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ మరియు సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడంలో పాఠశాల తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.

# మీలాద్-ఉన్ నబీ వేడుకల్లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలు

**పత్తికొండ :** మీలాద్-ఉన్- నబీ పండగ సందర్భంగా పత్తికొండలోని పెద్ద మసీదు జామియా మస్జిద్ అహ్లె సున్నత్ వల్ జమాత్‌లో ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వివిధ మతపరమైన,ఆధ్యాత్మిక కార్యక్రమా లను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఫజ ర్ నమాజ్ అనంతరం దరూద్ షరీఫ్ జిక్ర్,(దైవస్మరణ)కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్ర మం.కారుమంచి.ఫ ఖ్రుద్దీన్ సాహెబ్ నిజామీ పర్యవేక్షణలో జరిగింది.అనంతరం దరూద్ వసలాం, ఫాతెహా ఖ్వానీ నిర్వహించారు.జామి యా మస్జిద్ ఇమామ్,వఖతీబ్ హాఫిజ్ వ ఖారీ ముహమ్మద్ ఫారూఖ్ సాహెబ్ నిజామీ దువా చేశారు.అనంతరం తబ ర్రుకాత్( పవిత్ర ప్రసాదం) పంపిణీ చేశా రు. ఉదయం 11.30 గంటల నుంచి మ ధ్యాహ్నం 1 గంట వరకు జామియా మ స్జిద్ లో ప్రత్యేక ప్రసంగం,పిల్లల కార్య క్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం పిల్లల ఉపాధ్యాయులు హాఫిజ్ వఖారీ ముహమ్మద్ గౌస్ పర్యవేక్షణలో జరిగిం ది.పిల్లలు ఖురాన్ పఠనం,నాత్, సలాం, సంభాషణలు, దువాలు, కలిమాలను చక్కగా ప్రదర్శించారు.పిల్లలను ప్రోత్స హిస్తూ వారికి బహుమతులు అందజేశా రు.ఈ సందర్భంగా ప్రవక్త ముహమ్మద్ (స) వారి పవిత్ర జీవిత చరిత్ర, సత్ప్ర వర్తన, బోధనలు,ఆదర్శ జీవితం గురిం చి ప్రత్యేకంగా ప్రసంగించారు.ప్రవక్త ము హమ్మద్ (స) మక్కా నగరంలో ఖురైష్ తెగకు చెందిన బనూ



హాషిం కుటుంబం లో జన్మించారు.నిజాయితీ,విశ్వసనీ యత,ద య,కరుణ,న్యాయం, సత్ప్రవ ర్తనలకు ఆయన అత్యున్నత ప్రాధాన్య త ఇచ్చారు.అందుకే మక్కా ప్రజలు ఆ యనను 'సాదిఖ్'(సత్యవంతుడు), 'అ మీన్'(నమ్మకస్తుడు) అని గౌరవంగా పి లిచేవారు.నలభై సంవత్సరాల వయ స్సులో హిరా గుహలో తొలి దివ్యవాణి అవతరించగా,అనంతరం ఏకదైవారా ధన,స త్యం,ధర్మం,ప్రేమ,దయ,న్యా యం వైపు ప్రజలను ఆహ్వానించారు. 622 సంవత్సరంలో మదీనా మునవ్వ రాకు హిజ్రత్(వలస వెళ్లడం) సోదర భావం,న్యాయం,శాంతి,సామాజిక స మానత్వానికి ఆదర్శంగా నిలిచే సమా జాన్ని నిర్మించారు.ఆయన ప్రవక్త (స )ప విత్ర జీవితం నేటికీ మానవాళికి సత్ప్ర వర్తన,ధర్మం,నైతిక విలువలకు మార్గద ర్శకంగా నిలుస్తోంది.జోహర్ నమాజ్ అనంతరం అదే మసీదులో పవిత్ర అవ శేషాల (ఆసార్-ఎ-ముబారక్) దర్శనా నికి ఏర్పాట్లు చేశారు.భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో హాజరైన వారికి భోజన ఏర్పాట్లు చేశారు. పిల్లల కు కూడా ప్రత్యేకంగా భోజన సదుపా యం కల్పించారు.ప్రతి ఏడాది మాదిరి గానే ఈ ఏడాది కూడా అసర్ నమాజ్ అనంతరం జామియా మస్జిద్ అహ్లె సు న్నత్ వల్ జమాత్ నుంచి మీలాద్-ఉ న్-నబీ జులూస్ ప్రారంభమైంది. మస్జిద్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు, అక్క డి నుంచి ఫక్కు మియా దర్గా వరకు జులూస్(ఊరేగింపు) కొనసాగింది. దర్గా వద్ద జులూస్ ముగిసింది. ఈ జులూస్ లో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవక్త ముహమ్మద్ (స) పట్ల తమ భక్తి, ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఫ క్కు మియా దర్గా వరకు జులూస్‌లో పా ల్గొన్నరు వారికి భోజన ఏర్పాట్లు చేశా రు.మీలాద్-ఉన్-నబీ సందర్భంగా నిర్వ హించిన అన్ని కార్యక్రమాల్లో ముస్లిం సోదరులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## కర్నూల్ లో ఘనంగా భావన డయా బెస్ట్ రైస్ త్రివేణి ట్రేడర్స్ ప్రారంభం






**కర్నూల్ :** చక్కెర నియంత్రణ, మెరుగైన ఆరోగ్యం అనే లక్ష్యంతో రూపొందించిన భావనా డయా బెస్ట్ రైస్ త్రివేణి ట్రేడర్స్ ఇప్పుడు మన కర్నూల్ నగరం ఎన్ ఆర్ పేట మున్సిపల్ ఆఫీసు ఎదురుగా రెండవ లైన్ అపోలో హాస్పిటల్ వెనుక అందుబాటులోకి తీసుకొచ్చారు.ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్ల నేపథ్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం.ఈ నేపథ్యంలో షుగర్ నియంత్రణతో పాటు మెరుగైన ఆరోగ్యాన్ని లక్ష్యంగా చేసుకుని భావనా డయా బెస్ట్ రైస్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చారు.కార్యక్రమంలో సుధీర్ జమ్మలమూడి డయా రైస్ చైర్మన్ విజయవాడ మాట్లాడుతూ భావనా డయాబెస్ట్ రైస్ సుమారు 7 సంవత్సరాలుగా ఫారెన్ బిట్స్ ని ఇండియన్ బిట్స్ ని తీసుకొని క్రాస్ ఫీడ్ చేసి పుట్టించిన విత్తనమే భావన డయాబెటిస్ దాదాపు ఏడు సంవత్సరాలు రీసెర్చ్ పూర్తి చేసుకుని 72 కోట్ల రూపాయల ఖర్చుతో షుగర్ పేషెంట్స్ కొరకు కు అందుబాటులోకి రైస్ ని తీసుకొచ్చామని వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖాజా మాలిక్ గ్లోబల్ టౌన్షిప్ డైరెక్టర్ , కర్నూల్ డయా రైస్ డిస్ట్రిబ్యూటర్ సంజయ్ గౌడ్ లు నిర్వాహకులు, ప్రతినిధులకు రైస్ యొక్క ప్రత్యేకతలను వివరించారు. షుగర్ విషయంలో ఆందోళన తగ్గించి ఆరోగ్యకరమైన జీవనశైలికి తోడ్పడే ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ రైస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.ఈ రైస్‌కు సంబంధించిన ప్రత్యేకతలు, వినియోగ విధానం, మార్కెట్లో లభ్యత వంటి అంశాలను వివరించారు.కార్యక్రమంలో పలువురు నిర్వాహకులు, వ్యాపార ప్రతినిధులు పాల్గొని భావనా డయా బెస్ట్ రైస్‌ను ప్రజలకు పరిచయం చేశారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతున్న ఈ రోజుల్లో... ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలకు ప్రాధాన్యత పెరుగుతోంది.ఈ నేపథ్యంలో భావనా డయాబెస్ట్ రైస్ ను వినియోగదారుల వినియోగించుకుని ఆరోగ్యాన్ని అదుపులో పెట్టుకోవాల్సిందిగా కోరారు.

## మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా రాయపాటి శ్రీనివాస్‌కు ఐ.ఏ.హెచ్.ఈ అంతర్జాతీయ సంస్థ చే మదర్ తెరిసా గ్లోబల్ హ్యూమానిటీరియల్ అవార్డు పురస్కారం

**కర్నూలు :** మదర్ థెరిస్సా జయంతి ని పురస్కరించుకొని ప్రముఖ సామాజిక సేవకులు రాయపాటి శ్రీనివాస్‌కు .మానవ సేవ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చేస్తున్న కృషిని గుర్తించిఐ.ఏ.హెచ్.ఈ అంతర్జాతీయ సంస్థ చే మదర్ తెరిసా గ్లోబల్ హ్యూమానిటీరియల్ అవార్డు పురస్కారం గౌరవాన్ని అందజేశారు.మదర్ థెరిస్సా చూపిన ప్రేమ, కరుణ, నిస్వార్థ సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని రాయపాటి శ్రీనివాస్ అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని.పేదలు, మహిళలు, యువత మరియు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు రాయపాటి శ్రీనివాస్ నిరంతరం కృషి చేస్తున్నారని సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సామాజిక బాధ్యత, సమానత్వం, మానవతా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు అంతర్జాలంలో జరిగిన సమావేశంలో అవార్డుల కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు.మదర్ థెరిస్సా జీవితం ప్రతి ఒక్కరికీ సేవా స్ఫూర్తిని అందించే గొప్ప సందేశమని రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.యువత సమాజ సేవలో చురుకుగా పాల్గొని దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా తనను సత్కరించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.ఈ గౌరవం తనపై మరింత సామాజిక బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా నిరంతరం మానవ సేవకు అంకితమవుతానని వెల్లడించారు. మదర్ తెరిసా జయంతిని పురస్కరించుకొని నేడు నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ఆయనను అభినందించారు.






## కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ తక్షణమే ఏర్పాటు చేయాలి

### సర్క్యూట్ బెంచ్ వద్దు శాశ్వత బెంచ్ కావాలని న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు






**కర్నూల్ :** కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కర్నూలు లో న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. కర్నూలు జిల్లా కోర్టు ఎదుట హైకోర్టు బెంచ్ సాధన కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది సూభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలుకు రావలసిన హైకోర్టును అమరావతికి తరలించి కర్నూలు కు అన్యాయం చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామి ప్రకారం కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కూడా కర్నూలు పర్యటనలో న్యాయవాదులకు హామీ ఇచ్చారని అయితే అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఇచ్చిన మాట ప్రకారం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కర్నూల్ లో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు వల్ల ప్రజలకు కలిగే న్యాయ సేవలు ప్రజలకు మరింత అందుబాటులోనికి రావడంతో పాటు రాయలసీమ ప్రాంత ప్రజలకు న్యాయం పొందడంలో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. కర్నూల్ లో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఉత్సవాల్లో భక్తులపై 'అదనపు భారం

### రూ.10 ఎంఆర్‌పీకి రూ.12.. 'కూలింగ్ ఛార్జ్' పేరుతో వసూళ్లు . బోర్డు కిందా రూ.5రూ.10 వసూళ్ల

### ఆరోపణలు. భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని అదనపు దోపిడీ . అధికారుల పర్యవేక్షణ ఏది తనిఖీలు

### ఎక్కడ చర్యలు ఎప్పుడు

**ఉరుకుంద :** కౌతాళం మండలం ఉరుకుందలో శ్రీ ఉరుకుంద వీరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాలు నెల రోజులపాటు జరుగుతున్న నేపథ్యంలో భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని అధిక వసూళ్లు జరుగుతున్నాయంటూ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు ఎంఆర్‌పీ రూ.10గా ఉన్న ప్యాకెట్ వస్తువును రూ.12కు విక్రయిస్తూ 'కూలింగ్ ఛార్జ్' పేరుతో అదనంగా రూ.2 వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత శౌచాలయము' అని బోర్డు ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల వద్ద సైతం రూ.5 నుంచి రూ.10 వరకు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.ఉచితంగా అందించాల్సిన సౌకర్యాలకు డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారో, ఎంఆర్‌పీ కంటే అధిక ధరకు వస్తువులు విక్రయించేందుకు ఎవరు అనుమతించారో అధికారులు స్పష్టం చేయాలని భక్తులు కోరుతున్నారు. భక్తుల రద్దీ ఉన్న సమయంలో ఇలాంటి వసూళ్లపై సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి, వాస్తవాలు నిర్ధారించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు ఎం. శివలింగ, తండ్రి: వీరన్న కోరారు.ఉత్సవాల పేరుతో భక్తుల జేబులకు చిల్లులు పడకుండా అధికారులు నిఘా పెంచుతారా లేక ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోరా అన్నది వేచి చూడాలి.








# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరు పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆయా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జామియా మసీదు, ఖునీ పంజా మైదానం, సున్నం బట్టి మసీదు, గోనెగండ్ల రోడ్డు, హాఫిజ్ మసీదు, గాంధీ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా తిరిగి జామియా మసీ దు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ముస్లిం సోదరులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు శ్రీ పెద్దమ్మవ్వ 16వ వార్షికోత్సవం ముస్తాబైన శ్రీపెద్దమ్మవ్వ దేవాలయం

**పత్తికొండ :** పట్టణంలోని పా తపేట ఉప్పరకట్ట దగ్గర ఉన్న శ్రీ పెద్దమ్మ అవ్వ దేవాలయం 16వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఉప్పర భాస్కర్, ఉప్పర రవి,ఉప్పర నాగేష్,ఉప్పర నర సింహమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం ఉదయం శ్రీ పెద్ద మ్మవ్వ కి ప్రత్యేక పూజలతో పాటు హో మం,ఆరాధన పూజ ఉత్సవాలు ఉంటా యని అన్నారు.ప్రతి సంవత్సరం ఆగస్టు 27వ తేదీ శ్రీ పెద్దమ్మవ్వ దేవాలయ వా ర్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.పూజ అనంతరం మధ్యా హ్నం వేలాది మంది భక్తులకు అన్నదా న కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపా రు.కావున భక్తులు శ్రీ పెద్దమ్మవ్వ వార్షి కోత్సవ పూజలో పాల్గొని అమ్మవారి కృ పకు పాత్రులు అవ్వాలని కోరారు.



## నూతన గృహప్రవేశ వేడుకలకు హాజరైన భాస్కర్ల చంద్రశేఖర్



**నందవరం :** నందవరం మండలం మాచాపురం గ్రామానికి చెందిన చాకలి మల్లికార్జున నూతన గృహప్రవేశ వేడుకలో ఎమ్మిగనూరు నందు బుధవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ కురువ మల్లయ్య, నందవరం మండల టీడీపీ అధ్యక్షులు ఖాసింవలి, సోమలగూడూరు వెంకటరామిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన గృహానికి చేరుకున్న టీడీపీ నాయకులకు మల్లికార్జున కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.వారిని శాలువా, పూలమాలలతో సన్మానించి ఆత్మీయంగా ఆహ్వానించారు.నూతన గృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. మల్లికార్జున కుటుంబ సభ్యులు నూతన గృహంలో సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులందరికీ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మల్లికార్జున కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి,నూతన గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేట సామేలు,మాచాపురం మాబుహుస్సేన్,రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఏళ్ల కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ఇంటి ఇంటికి తిరిగి వివరిస్తున్న.తలారి నాగేష్. హరికృష్ణ



**పత్తికొండ :** రాష్ట్ర కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలం వ్యవధిలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించే విధంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టింది ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం 30వ రోజు పత్తి కొండ ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్ ఆదే శాలు మేరకు మండల పరిధిలోని కోతి రాళ్ళ,కనకదిన్నె గ్రామాలల్లో టీడీపీ నా యకులు తలారి నాగేష్,హరికృష్ణ ఆద్వ ర్యంలో రెండు గ్రామాలలో విస్తృతంగా ఇంటింటికి టిడిపి జోరు కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ చేసిన అభి వృద్ధి పనులపై ప్రజలకు వివరించారు, అంతేకాకుండా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై ఆరా తీసి ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలపై కూడా స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకు న్నారు.ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి సంక్షేమ పథకాలైన పేదలకు అందాలనే సంకల్పంతోనే ప్రభుత్వం పని చేస్తుంద ని అన్నారు ఈ కార్యక్రమంలో బాలకృష్ణ సోము పరమేష్ టిడిపి కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు

## కర్నూల్ లో వైభవంగా మీలాద్ ఉన్ నబీ వేడుకలు

**కర్నూల్ :** మిలాద్ ఉన్ నబీ (ఈద్-మిలాద్-ఉన్-నబీ) అనేది ఇస్లామిక్ కాలెండర్ ప్రకారం మూడవ నెల అయిన రబీ-ఉల్-అవ్వల్ 12వ రోజున మహమ్మద్ ప్రవక్త జన్మదినం సం దర్భంగా జరుపుకునే పవిత్రమైన పండుగ. ఇందులో భాగంగానే మీలా ద్-ఉన్- నబీ వేడుకలను కర్నూల్ నగర ంలోని లాల్ మజీద్ నందు గురువు సయ్యద్ షఫి పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో మత పరమైన,ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅ తిథిగా ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డిఎస్పి మహబూబ్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత గురువు సయ్యద్ షఫీ పాషా ఖాద్రీ,డిఎస్పి మహబూబ్ బాషా లు మాట్లాడుతూ.మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, దయ, ప్రేమ, సహనం మరియు మానవత్వపు మార్గాన్ని మన ముస్లిం సోదరులందరూ స్మరించుకోవాలన్నారు.ప్రవక్త జీవిత చరిత్రను స్మరించడం, ప్రత్యేక ప్రార్థనలు చేయడం మరియు దానధర్మాలు చేయాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులందరూ లాల్ మజీద్ నుండి ర్యాలీగా బయలుదేరి రాజ్ విహార్ సర్కిల్ నందు ఉన్న దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువులు మహమ్మద్ ప్రవక్త గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు, ట్రెజరర్ సయ్యద్ మహమ్మద్, రషీద్ పాషా, డాక్టర్ సయ్యద్, జునైదు పాషా మరియు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





# ఇంటర్ కూడా పాస్‌కాకుండానే డాక్టర్ హైదరాబాద్ లో నకిలీ వైద్యుల గుట్టురట్టు

**జూబ్లీహిల్స్, సికింద్రాబాద్‌లో టాస్క్?ఫోర్స్ పోలీసుల ఏకకాల దాడులు**

**బయటపడిన నకిలీ వైద్యుల బాగోతం 12 మంది ఫేక్ డాక్టర్లు అరెస్ట్**

**నకిలీ ఎంబీబీఎస్ సర్టిఫికెట్లు, ఎక్స్?పైర్‌మెడిసిన్ స్వాధీనం**



అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్లే సామాన్యుడి ప్రాణాలను కాపాడాల్సిన వైద్యమే కొందరికి వ్యాపారంగా మారింది. సరైన విద్య అర్హతలు లేకపోయినా తెల్లకోటు వేసుకుని, స్టెతస్కోప్ మెడలో వేసుకుని ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యుల బాగోతాన్ని హైదరాబాద్ పోలీసులు బట్టబయలు చేశారు. నగరంలో విస్తృతంగా నిర్వహించిన సోదాలు వైద్య వర్గాల్లోనూ, ప్రజల్లోనూ కలకలం రేపాయి. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో టాస్క్?ఫోర్స్ పోలీసులు ఏకకాలంలో పలు క్లినిక్‌లపై దాడులు నిర్వహించారు. ఎటువంటి డిగ్రీలు, అనుమతులు లేకున్నా రోగులకు వైద్యం అందిస్తున్న నకిలీ డాక్టర్ల జాడను గుర్తించి అరెస్ట్ చేశారు.ఏళ్లుగా వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులు హైదరాబాద్‌లో అర్హతలు లేకున్నా డాక్టర్లుగా చెలామణి అవుతున్న పలువురు నకిలీ వైద్యులను అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వెల్లడించారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి పన్నెండు మంది నకిలీ డాక్టర్లను గుర్తించినట్లు తెలిపారు. వీరిలో గతంలో కాంపౌండర్, ల్యాబ్‌టెక్నీషియన్, నర్స్, పారా మెడికల్ గా పని చేసినవారు ఉన్నారని తెలిపారు. ఓ నకిలీ డాక్టర్ కనీసం ఇంటర్మీడియట్‌కూడా అర్హత సాధించలేదని టాస్క్?ఫోర్స్ డీసీపీ వెల్లడించారు. వీరు క్లినిక్ ల ద్వారా ఏళ్ల తరబడి ప్రజలకు సెలైన్లు, ఇంజెక్షన్లు మందులతో పాటు కొన్ని సందర్భాల్లో కుట్లు కూడా వేసిన్నట్లు తెలిపారు.హైదరాబాద్ లో నకిలీ వైద్యులను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు కాలం తీరిన మందులు స్వాధీనం : ఎలాంటి అర్హత లేని ఫేక్ డాక్టర్లు నకిలీ డిగ్రీ, ఎంబీబీఎస్ ధ్రువపత్రాలను కూడా సృష్టించినట్లు పోలీసులు తనిఖీలో వెల్లడైంది. ఉత్తర భారత దేశంలోని ఓ యూనివర్సిటీ పేరుతో హైదరాబాద్ లోనే ఫేక్ ఎంబీబీఎస్‌సర్టిఫికెట్లను పొందినట్లు గుర్తించారు. వీరికి సహాయం చేసిన వారిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ డీసీపీ స్పష్టం చేశారు. అలాగే వీరి నుంచి గడువు తీరిన పలు రకాల యాంటీబయాటిక్స్, సెలైన్ బాటిళ్లు, సిరంజీలతో పాటు స్టెతస్కోపులు, బీపీ మెషీన్లు, సర్జికల్ కత్తెరలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు.నకిలీ వైద్యులకు ఫేక్ సర్టిఫికెట్లు సృష్టిస్తున్నావారు, మందులు సరఫరా చేస్తున్నవారితో పాటు ప్రిస్క్రిప్షన్‌పేపర్?ను కూడా ఎవరు తయారు చేసి ఇస్తున్న వారిని కూడా గుర్తిస్తామని పోలీసులు తెలిపారు. ఫేక్ డాక్టర్లకు, వారికి ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు."వైద్యం కోసం వెళ్తున్న వారు జాగ్రత్తగా ఉండాలి. రిజిస్టర్డ్ డాక్టర్, మెడికల్ ప్రాక్టీషనర్ల ద్వారానే చికిత్స చేయించుకోవాలి. ఈ నకిలీ వైద్యులు తక్కువ ఫీజు తీసుకొని పేద, సామాన్య ప్రజలను తమ దగ్గరికి వచ్చేలా చేస్తున్నారు. వీరితో వైద్యం చేయించుకుంటే అనారోగ్య సమస్యలు భవిష్యత్తులో తీవ్రంగా మారే అవకాశం ఉంది. ఇలా నకిలీ వైద్యుల కారణంగా ఆగస్టులోనే తెలంగాణలో ఇద్దరు చనిపోయారు. అందుకే డాక్టర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ మీకు ఎవరైనా ఫేక్ డాక్టర్ల గురించి తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి" గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, టాస్క్‌ఫోర్స్ డీసీపీ.

# తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం ఆరుగురు ఏపీ వాసులు మృతి

**సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలో రోడ్డు ప్రమాదం**

**కోదాడ మండలం దొరకుంట వద్ద కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు**

**కంటైనర్‌ను బస్సు వెనుకనుంచి ఢీకొట్టడంతో ఆరుగురు మృతి**

**కోదాడ సమీపంలో రోడ్డు ప్రమాదం**

తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇవాళ తెల్లవారుజామున సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దొరకుంట శివారులో కంటైనర్‌ను ఓ ప్రైవేట్‌బస్సు వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా 20 మందికి తీవ్రగాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతులు ఏపీకి చెందిన వారిగా గుర్తించారు. బస్సు హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆరుగురి మృతదేహాలు ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా పోలీసులు, ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది రాకపోకలను పునరుద్ధరించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఐరన్ సామగ్రితో రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో ఐరన్ షీట్స్ బస్సులోకి చొచ్చుకెళ్లాయి. దీంతో నిద్రమత్తులో ఉన్న ప్రయాణికుల తలలో గుచ్చుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటన తర్వాత బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 9గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట కలెక్టర్, జిల్లా ఎస్పీ కోదాడ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు.

**మృతుల వివరాలు :**

1. యాసారపు చిన్ని(32) - ఎన్టీఆర్ జిల్లా తేల్లప్రోలు గ్రామం
2. బొల్లిపొంగు మేరీ జోష్న(29) - విజయవాడ
3. కేశవుల నాగేంద్రబాబు - విజయవాడ
4. సురవరపు షకీనాగా గుర్తించగా మరో ఇద్దరి వివరాలు తెలియాల్సి ఉంది.

క్షతగాత్రుల వివరాలు చందన, భవాని, యశ్వంత్, విటల్, మనోహర్, అనిల్‌కుమార్ ధ్రువ, జయసింగ్ కుమార్, విజయలక్ష్మి, రమణమ్మ సుధాకర్, నవీన్‌కుమార్, అవినాశ్, వంశీగా గుర్తించారు.కోదాడ రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో మరో 11 మంది తీవ్రంగా గాయపడగా, నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు.




గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. కోదాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఆరుగురు మరణించడం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యతగా బస్సుల యాజమాన్యం వ్యవహరించాలని మండిపల్లి సూచించారు.కోదాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్‌ను ఆదేశించారు. కోదాడ రోడ్డు ప్రమాదంపై ఆ రాష్ట్ర మంత్రి ఉత్తమ్?కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలిచ్చారు.

# కాటన్ బ్యారేజీకి పూడిక ముప్పు ప్రక్షాళనకు ఎన్డీయే సర్కార్ కసరత్తు

**1.25 టీఎంసీలకు పడిపోయిన కాటన్ బ్యారేజీ నీటి నిల్వ సామర్థ్యం**

**వైఎస్సార్సీపీ హయాంలో పనులు చేయకుండానే బిల్లుల కోసం యత్నం**

**పాత ఒప్పందం రద్దు కొత్త టెండర్లకు జలవనరుల శాఖ ఆదేశాలు**



ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వరప్రదాయిని ధవళేశ్వరం కాటన్ బ్యారేజీలో పూడికతీతకు రంగం సిద్ధమైంది. బ్యారేజీలో ఇసుక, మట్టి భారీగా పేరుకుపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం సగానికి పైగా పడిపోయింది. ఈ నేపథ్యంలో పూడిక తీసేందుకు ఎన్డీయే ప్రభుత్వం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడకుండా సరికొత్త విధానాల్లో పూడిక తీసేందుకు గల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది.సగానికి పడిపోయిన సామర్థ్యం ఉభయ గోదావరి జిల్లాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి సుమారు 10 లక్షల ఎకరాలకు పైగా కాటన్ బ్యారేజీ ద్వారానే సాగునీరు అందుతోంది. అంతేకాకుండా లక్షలాది మంది ప్రజల తాగునీటి అవసరాలను సైతం ఇదే తీరుస్తోంది. ఈ బ్యారేజీని వాస్తవానికి 2.98 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించారు. కానీ కాలక్రమంలో ఇందులో ఇసుక, కంకర, ఒండ్రు మట్టి, గ్రావెల్ భారీగా పేరుకుపోయాయి. దీంతో బ్యారేజీ నీటి నిల్వ సామర్థ్యం ప్రస్తుతం కేవలం 1.25 టీఎంసీలకు పరిమితమైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.పాత కాంట్రాక్ట్ రద్దు, కొత్త టెండర్లు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 2021లో బ్యారేజీ డ్రెడ్జింగ్ (పూడికతీత) పనుల కోసం రూ.272 కోట్లతో పాలనామోదం ఇచ్చారు. అఖండ గోదావరి ఎడమగట్టున పూడిక తీసేందుకు రూ.144.43 కోట్లు, కుడిగట్టుకు రూ.128.32 కోట్లతో టెండర్లు పిలిచి పనులు అప్పగించారు. అయితే అప్పట్లో పనులు దక్కించుకున్న సంస్థ, క్షేత్రస్థాయిలో ఎలాంటి పనులు చేయకుండానే నేరుగా బిల్లులు వసూలు చేసుకునేందుకు ప్రయత్నించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసింది. తాజాగా ఈ ఏడాది (2026) జనవరి 8న మళ్లీ కొత్త టెండర్లు పిలవాలని జలవనరుల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.బేతీమెట్రిక్ సర్వే అత్యవసరం కాటన్ బ్యారేజీలో ప్రస్తుతం పూడిక ఏ స్థాయిలో ఉందో కచ్చితంగా తేల్చాల్సి ఉంది. ఎక్కడెక్కడ నీటి ప్రవాహ సామర్థ్యం తగ్గిపోయిందనే అంశాలను సాంకేతికంగా నిర్ధారించాలని నిపుణులు సూచిస్తున్నారు. పూడిక వల్ల భవిష్యత్తులో వరద నిర్వహణ, సాగునీటి పంపిణీకి తీవ్ర ఆటంకం కలుగుతుంది. ఈ నేపథ్యంలో ముందుగా బ్యారేజీలో బేతీమెట్రిక్ సర్వే నిర్వహించనున్నారు. ఆ తర్వాత సబ్ బాటమ్ ప్రొఫైలింగ్ ద్వారా పూడిక తీరుతెన్నులను క్షుణ్ణంగా అధ్యయనం చేయనున్నారు.ఆదాయం తెచ్చే 'రెవెన్యూ జనరేషన్' నమూనా పూడికతీత పనుల్లో సర్కారుపై వేల కోట్ల రూపాయల ఆర్థిక భారం పడకుండా 'రెవెన్యూ జనరేషన్' (ఆదాయ సృష్టి) నమూనాను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తుంగభద్ర జలాశయం పూడికతీతపై ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ మంత్రి, ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఒక ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటైంది. ఆ భేటీలో ప్రధానంగా ఈ రెవెన్యూ జనరేషన్ నమూనాపైనే చర్చించారు. విదేశాలతో పాటు, మన పొరుగు రాష్ట్రం తెలంగాణలోని దిగువ మానేరు, మిడ్ మానేరు, కడెం ప్రాజెక్టుల్లో దీన్ని ఇప్పటికే అమలు చేశారు.డ్రెడ్జర్లతో పర్యావరణహితంగా పూడిక తీయడం ఈ నమూనా ముఖ్య ఉద్దేశం. అలా తీసిన మట్టిని రైతులకు వ్యవసాయానికి అందిస్తారు. పూడికలో వినియోగించదగ్గ ఇసుక తదితర పదార్థాలను మార్కెట్లో విక్రయించి, ఆ మొత్తాన్ని కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి చెల్లిస్తారు. తద్వారా పనులు జరగడంతో పాటు ఖజానాకు ఆదాయం వస్తుంది. కేంద్ర పర్యావరణ నిబంధనలకు లోబడి, నదీగర్భాన్ని అతిగా తవ్వకుండా ఉండేందుకు పనులు ప్రారంభించడానికి ముందే పర్యావరణ, సాంకేతిక అధ్యయనం చేసేలా అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

# సురక్షిత ప్రయాణానికి ఈ సూచికలను పాటించాలి రోడ్డు పక్కనుండే ఈ గుర్తుల అర్థాలు తెలుసా

**సూచిక బోర్డుల పట్ల అవగాహన లేక తరచూ రోడ్డు ప్రమాదాలు**

**వంతెనలు, హైవేలపై కీలక పాత్ర పోషించే చిహ్నాలు**

**సురక్షిత ప్రయాణానికి అవసరమయ్యే గుర్తుల పూర్తి వివరాలివే**




రహదారులపై ప్రయాణిస్తున్నప్పుడు రోడ్డుకు పక్కన బోర్డులపై రేడియంతో కొన్ని గుర్తులు కనిపిస్తుంటాయి. రహదారులకు అనుగుణంగా సురక్షితంగా ప్రయాణం చేయడానికి ఇవి ఎంతో దోహదపడతాయి. ఈ చిహ్నాల గురించి తెలుసుకొని, వాటిని పాటిస్తే గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే వీటి గురుంచి పూర్తిగా అవగాహన ఉండాల్సిన అవసరముంది. మరి రకరకాల ఈ గుర్తులు ఎందుకు ఏర్పాటు చేస్తారోవాటి సూచల అర్థాలేంటో పూర్తిగా తెలుసు కుందాం.పాదచారులు నడిచే దారి : ఈ సూచిక బోర్డు అధికంగా సిగ్నళ్లు, కూడళ్ల దగ్గర కనిపిస్తుంది. ముందుగా జీబ్రా క్రాసింగ్ ఉందని, నెమ్మదిగా వెళ్లాలని దీని అర్థం. పాదచారులు కూడా జీబ్రా క్రాసింగ్?పైనే రోడ్డు దాటడం సురక్షితం. పలువురికి వీటి గురించి అవగాహన లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలకు దారితీస్తోంది.యూటర్న్ లేదు : ఈ గుర్తు బోర్డు ఉందంటే అక్కడ వాహనాన్ని యూటర్న్‌తీసుకోవడం నిషేధం అని గమనించాలి. కేవలం యూటర్న్‌సూచిక బోర్డు ఉన్న దగ్గరే మలుపు తీసుకోవాలి.విద్యాసంస్థలు : ఈ ప్రాంతంలో స్కూళ్లు, కాలేజీలు ఉన్నాయని ఈ చిహ్నం సూచిస్తుంది. విద్యార్థులు రోడ్డు దాటే అవకాశం ఉంటుందని, నెమ్మదిగా వెళ్లాలని తెలియజేస్తుంది.ఇరుకు వంతెన : ఈ గుర్తున్న బోర్డు కనిపించిందంటే ముందట ఇరుకు వంతెన ఉన్నట్లు అర్థం. ఈ ప్రాంతంలో స్లోగా వెళ్లడంతో పాటు ఎదురుగా వచ్చే వాహనాన్ని గమనించాల్సి ఉంటుంది.వాహనాలు నిలపరాదు : ఇది నో పార్కింగ్‌బోర్డు. ఈ గుర్తు ఉండే చోట్లలో వాహనాలను నిలపరాదు. ట్రాఫిక్ సిబ్బంది ఈ సూచిక బోర్డులు ఉన్న చోట నిలిపిన వాహనాలకు జరిమానా కూడా విధిస్తారు.వేగానికి సూచిక : ఇలా 30 కిలో మీటర్‌పర్‌అవర్ నంబర్లు ఉండే సూచిక బోర్డు ఉంటే వేగానికి సంబంధించిందని గమనించాలి. రోడ్డు స్వభావం, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా 30,60,80 వంటి అంకెల బోర్డులు ఉంటాయి. అంటే ఆ నంబర్ కంటే ఎక్కువ వేగంతో ప్రయా ణించకూడదని వీటి అర్థం.వేగ నియ ంత్రికలు : ఈ సూచికలు ఉన్న చోట ముందట ఎగుడు దిగుడుగా ఉండే వేగ నియంత్రికలు (స్పీడ్ బ్రేకర్లు) ఉన్నాయని గమనించాలి. వా హనాల వేగాన్ని నియంత్రించడానికే వీటిని ఏర్పాటు చేస్తారు.ఈ బరువు మించరాదు : సూచిక బోర్డుపై నంబర్లు ఉండి పక్కన టీ అని ఉంటే అవి బరువుకు సంబం ధించింది అని అర్థం. ఇది ప్రధానంగా వంతెనలు ఉన్న చోట ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఉదాహరణకు బోర్డుపై 18టీ అని ఉందంటే ఆ రహదారి లేదా వంతెనపై 18 టన్నులకు మించి బరువున్న వాహనాలు వెళ్లడం నిషేధం. ఆయా వంతెనలు, రహదారుల సామర్థ్యం మేరకు ఈ నంబర్లలో వ్యత్యాసం ఉంటుంది.ముందు ఇరుకు దారి : కొద్ది దూరంలో రహదారి ఇరుకుగా ఉందని ఈ చిహ్నం సూచిస్తుంది. వాహన వేగాన్ని తగ్గించి మరింత జాగ్రత్తతో వెళ్లాలని గమనించాలి."రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడు, ప్రయాణికులు సూచిక బోర్డులపై ఉండే గుర్తుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి సైతం ఈ సూచికలు ఉపకరిస్తాయి. వాటిపై ఉండే గుర్తుల ఆధారంగా ముందుగా ఏముందో తెలుస్తుంది.

## కోనసీమలో బోటు ప్రమాదం సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు

**డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో బోటు ప్రమాదం అంతర్వేది సాగర సంగమం వద్ద ఇసుక దిబ్బలను వేగంగా ఢీకొట్టడంతో సోనా బోటుకు రంధ్రం డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమలో పడవ ప్రమాదం డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమలో పడవ ప్రమాదం**



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో బోటు ప్రమాదం జరిగింది. అంతర్వేది సాగర సంగమం వద్ద ఇసుక దిబ్బలను వేగంగా ఢీకొట్టడంతో సోనా బోటుకు రంధ్రం పడింది. అందులో ఉన్న మత్స్యకారులను తీసుకొచ్చేందుకు హార్బర్ నుంచి మరో బోటు వెళ్లగా కెరటాల ధాటికి ఆ దానికీ రంధ్రం పడింది. దీంతో ఆ బోటు వెనక్కి వచ్చేసింది. సముద్రంలో ఉండిపోయిన బోటులో పలువురు మత్స్యకారులు ఉన్నారు. వారిని సురక్షితంగా తీసుకొచ్చేందుకు స్థానిక మత్స్యకారులు, మెరైన్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

## గ్రేటర్ హైదరాబాద్‌లో ఒకే రోజు 17 అక్రమ కట్టడాల కూల్చివేత

**అంజయ్యనగర్ ఘటనతో మేల్కొన్న ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం భవన ప్రమాదం కేసులో కాంట్రాక్టర్ మహ్మద్ ఖాజామియా అరెస్ట్ అనుమతులు లేని నిర్మాణాలను నోటీసులు లేకుండా కూల్చేయాలని నిర్ణయం**



హైదరాబాద్‌లోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన.. నగరం ఎదుర్కొంటున్న పెను ప్రమాదాన్ని కళ్లకు కట్టింది. ఒకప్పుడు అటవీ ప్రాంతంగా ఉన్న ఈ ప్రదేశం, ఐటీ అభివృద్ధి పుణ్యమా అని రియల్ ఎస్టేట్ కేంద్రంగా మారి, ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. 50-60 గజాల చిన్న స్థలాల్లో సైతం కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఏడంతస్తుల దాకా భవనాలు నిర్మించడమే తాజా దుర్ఘటనకు కారణమని స్పష్టమవుతోంది.ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీక్ష సమావేశంలో అధికారుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పౌరుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని, అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాలతో జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల అధికారులు రంగంలోకి దిగారు.మంగళవారం ఒక్కరోజే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 17 అనధికార కట్టడాలను కూల్చివేశారు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లలో ఈ కూల్చివేతలు జరిగాయి. ఇప్పటివరకు మూడు జోన్లలో 54 అక్రమ నిర్మాణాలను గుర్తించగా, నిర్మాణ దశలో ఉన్నవాటిని నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయాలని అధికారులు నిర్ణయించారు.ఇదిలా ఉండగా, అంజయ్యనగర్ భవన ప్రమాద ఘటనలో ప్రధాన నిందితుడైన కాంట్రాక్టర్ మహ్మద్ ఖాజామియాను పోలీసులు అరెస్ట్ చేశారు. నాసిరకం సామగ్రితో నిర్మాణం చేపట్టడంతో పాటు, ప్రమాదాన్ని ముందే పసిగట్టినా అధికారులకు సమాచారం ఇవ్వకుండా పరారైనట్లు దర్యాప్తులో తేలింది. గచ్చిబౌలి టీఎన్‌జీవో కాలనీ వంటి ఇతర ప్రాంతాల్లోనూ ఇదే తరహా అక్రమ నిర్మాణాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కొండా సురేఖ మాజీ ఓఎస్డీ కేసు జూబ్లీహిల్స్ సీఐపై వేటు

**మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ కేసులో జూబ్లీహిల్స్ సీఐ సస్పెండ్ ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం, నిందితుడిని పట్టుకోవడంలో విఫలమవడమే కారణం రియల్టర్‌పై హత్యాయత్నం కేసులో సుమంత్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు మంత్రి కుమార్తె వ్యాఖ్యల వివాదం కొనసాగుతుండగానే ఈ పరిణామం చోటుచేసుకుంది**




రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) ఎన్. సుమంత్‌కు సంబంధించిన కేసులో జూబ్లీహిల్స్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌పై వేటు పడింది. కేసు దర్యాప్తులో నిర్లక్ష్యం వహించా రన్న ఆరోపణలతో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్‌ఓ) ముత్తు యాదవ్‌ను సస్పెండ్ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసును పోలీసులు చేపట్టిన చేసిన తీరుపై విచారణకు కూడా ఆదేశించారు.రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సుమంత్ ఇప్పటికీ పరారీలో ఉన్నాడు. ఈ కేసులో ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్ఐఆర్) నమోదు చేయడంలో జాప్యం జరిగిందని, నిందితుడిని పట్టుకోవడంలో సీఐ విఫలమయ్యారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి సుమంత్ డ్రైవర్‌ను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.బోడుప్పల్‌కు చెందిన రియల్టర్ గొంగిడి హరికృష్ణ ఫిర్యాదు మేరకు సుమంత్‌తో పాటు మరో ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి, రూ.10 కోట్లు డిమాండ్ చేశారని హరికృష్ణ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జులై 30న రాము కార్యాలయంలో కలవాలని సుమంత్ కోరగా, అక్కడికి వెళ్లిన తనను దుర్భాషలాడుతూ ఇనుప రాడ్‌తో దాడి చేశాడని తెలిపారు. సుమంత్ ఆదేశాలతో మిగిలిన వారు కూడా దాడిలో పాలుపంచుకున్నారని వివరించారు. ఈ దాడిలో తన ఎడమ చేతికి ఫ్రాక్చర్ అయిందని, తీవ్ర రక్తస్రావంతో పాటు ఇతర గాయాలయ్యాయని, ఆగస్టు 10న శస్త్రచికిత్స చేయించుకున్నానని బాధితుడు పేర్కొన్నాడు.ఈ ఫిర్యాదు ఆధారంగా మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో సుమంత్, రాము, ప్రశాంత్, అరుణ్ కుమార్ రెడ్డి, కార్తీక్, మహేందర్ రెడ్డిలపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఈ కేసును విచారణ నిమిత్తం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 109 కింద హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీలో దుమారం రేగిన విషయం తెలిసిందే. ఈ వివాదం నడుస్తున్న తరుణంలోనే, మంత్రి మాజీ ఓఎస్డీపై తీవ్రమైన ఆరోపణలతో కేసు నమోదు కావడం, ఇప్పుడు ఆ కేసులో పోలీసు అధికారిపై వేటు పడటం చర్చనీయాంశంగా మారింది.

# వర్షా కాలంలో నోరూరుంచే మొక్క రెసిపీస్.. ఇలా ట్రై చేయండి!







వర్షాకాలం మొదలైదంటే చాలు వాతావరణంలో మార్పులతో పాటు మన ఆలోచనల్లో కూడా మార్పులు వస్తాయి. వర్షాలు పడిన వెంటనే వేడి వేడిగా, కారంకారంగా ఏదైనా తినాలి అని మనసు లాగేస్తుంది. ముఖ్యంగా వేడిగా బజ్జీలు కనిస్తే మనసు అస్సలు ఆగదు. చటుక్కున నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. కానీ అలాంటి ఆయిలీ ఫుడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు రావచ్చు. కాబట్టి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా, వర్షం కాలంలో నోటి రుచిగా ఉండే మొక్కజొన్నలు, వాటి నుండి రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందా పదండి. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు. ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది.మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది.

ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు. ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు.తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకోండి. తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకోండి.

### నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం.. చరిత్ర, ప్రాముఖ్యత,

# ఈ ఏడాది రక్తదాతల దినోత్సవం థీమ్ ఏమిటంటే..



రక్తదానం చేయండి.. ప్రాణదాత కండి ఈ నినాదం గురించి అందరికీ తెలిసిందే. రక్తదానాన్ని గొప్ప దానంగా భావిస్తారు. ఒక యూనిట్ రక్తంముగ్గురు జీవితాలను కాపాడుతుంది. ఇలా రక్తం దానం చేయడం వలన ప్రాణం కాపాడడమే కాదు.. ఆరోగ్యానికి కూడా లాభం. అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో రక్తం అందుబాటులో లేకపోతే.. అది రోగి జీవితానికి ప్రాణాంతకం కావచ్చు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రస్తుతం అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్ప దానంగా పరిగణించబడుతుంది. శరీరంలో తగినంత రక్తం లేకపోవడం ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు.. సరైన సమయంలో రక్తం బాధితునికి అందుబాటులో లేకపోతే.. అప్పుడు రోగి జీవితం ప్రమాదంలో పడవచ్చు. అయితే రక్తదానం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటారు. ఈ రోజు ప్రధాన లక్ష్యం.. ప్రజలలో రక్తదానం గురించి అవగాహన కల్పించడం. కనుక ఈ రోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవానికి సంబంధించిన కొన్ని విషయాల గురించి తెలుసుకుందాం. ప్రపంచ రక్తదాతల దినోత్సవం చరిత్ర ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని తొలిసారిగా 2004లో జరుపుకున్నారు. 2005లో 58వ ప్రపంచ ఆరోగ్య సభ దీనిని వార్షిక ప్రపంచ కార్యక్రమంగా ప్రకటించింది. అప్పటి నుంచి రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటున్నారు. జూన్ 14 జీవశాస్త్రవేత్త, వైద్యుడు అయిన కార్ల్ ల్యాండ్‌స్టైనర్ పుట్టినరోజు కూడా. ఆయనను ఆధునిక రక్త మార్పిడి స్థాపకుడు అని పిలుస్తారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 థీమ్ ప్రతి సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అంటే 2025 సంవత్సరానికి ఇతివృత్తం “రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి: కలిసి మనం అందరం ప్రాణాలను కాపాడుకుందాం”. ఈ సంవత్సరం ఇతివృత్తం రక్తదానం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

**జగన్నాథునికి వేప పొడిని నైవేద్యంగా ఎందుకు సమర్పిస్తారో తెలుసా..**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం ప్రాముఖ్యత రక్తదానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. జూన్ 14 రక్తదాతలను గౌరవించడానికి అంకితం చేయబడింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం రక్తదానం గురించి అవగాహన పెంచి, రక్తదానం చేయమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. రక్తదానం చేయడం వల్ల పేద ధనిక అనే తేడాలేకుండా ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు. ఇక రక్త దానం చేయడం వలన అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. రక్తదానం ద్వారా శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి. ఇది హృదయ ఆరోగ్యానికి మంచిది. రక్త దానం చేయడం కూడా ఒక సామాజిక బాధ్యత. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు లేదా రక్తహీనతతో బాధపడుతున్నవారికి మీరు ఇచ్చే రక్తం ఒక వరం.

# అరటి పండు నల్లగా మారితే పారేస్తున్నారా?

# ఆగండి ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు!

సాధారణంగా అరటిపండు అనగానే పచ్చిగా లేదా కొద్దిగా పండిన వాటిని తినడానికే చాలామంది ఇష్టపడతారు. కానీ, బాగా పండి, తొక్క నల్లగా మారిన అరటిపండ్లను పారేయడం చాలామంది చేస్తుంటారు. నిజానికి, నల్ల మచ్చలు ఏర్పడిన లేదా పూర్తిగా పండిన అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మీకు తెలుసా? పోషకాలు నిండిన ఈ పండ్లు సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పుడు ఒక లుక్కేద్దాం. పండిపోయిన అరటిపండ్లు తినడం సాధారణంగా మంచిదే, కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. పండిపోయిన అరటిపండ్లు పోషకాలు నిండినవే, చాలా సందర్భాలలో తినడానికి సురక్షితమైనవే. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, ముఖ్యంగా మధుమేహం ఉన్నట్లయితే, ఎంత మోతాదులో తీసుకోవాలో చూసుకోవడం మంచిది. ఇలా మెత్తబడిన అరటిపండ్ల ప్రయోజనాలు, తినడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకుందాం..

**సులభంగా జీర్ణం:**అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. దీనివల్ల జీర్ణం చేసుకోవడం చాలా సులభం. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది మంచిది.

**యాంటీఆక్సిడెంట్లు అధికం:** బాగా పండిన అరటిపండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

**గుండె ఆరోగ్యానికి మంచిది:** వీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**మానసిక ప్రశాంతత:** పండిన అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఎక్కువగా ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**కండరాల నొప్పుల నుండి ఉపశమనం :** పొటాషియం అధికంగా ఉండటం వల్ల కండరాల నొప్పులు, తిమ్మిర్లను తగ్గించడంలో సహాయపడుతుంది.



**రొట్టెలు, స్మూతీలకు ఉత్తమం:** బాగా పండిన అరటిపండ్లు తీపిగా, మెత్తగా మారతాయి. ఇవి అరటిపండు బ్రెడ్, మఫిన్‌లు, స్మూతీలు వంటి వాటికి చాలా బాగుంటాయి. వాటి సహజ తీపి వల్ల అదనపు చక్కెర వేయాల్సిన అవసరం కూడా ఉండదు.

### ఎప్పుడు తినకూడదు/జాగ్రత్తలు:

**చక్కెర స్థాయిలు:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునే వారు బాగా పండిన అరటిపండ్లను పరిమితంగా తీసుకోవాలి లేదా వాటికి బదులుగా కొద్దిగా పచ్చిగా ఉన్న అరటిపండ్లను ఎంచుకోవడం మంచిది.

**బరువు తగ్గాలనుకునే వారికి:**బాగా పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

**వాసన/శిలీంధ్రం:** పండు పూర్తిగా నల్లగా మారి, పులిసిన వాసన వస్తే, జిగురుగా మారితే లేదా దానిపై శిలీంధ్రం (ఫంగస్/బూజు) కనిపిస్తే వాటిని తినకూడదు.

**లోపల నల్లగా ఉంటే :** తొక్క నల్లగా ఉన్నప్పటికీ, లోపలి గుజ్జు పూర్తిగా నల్లగా, మెత్తగా మారితే వాటిని పడేయడం మంచిది.

### పసుపు పొడిని ఇలా స్టోర్ చేయండి..

# మస్త్ రోజులు నిల్వ ఉంటది..!



వంటగదిలో మనం ప్రతిరోజూ ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసుల్లో పసుపు పొడి ఒకటి. పసుపు రుచి, రంగుతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అయితే పసుపు పొడిని ఎక్కువ రోజులు సురక్షితంగా నిల్వ చేయడం కొంచెం కష్టమైన పని. ఎందుకంటే సరిగ్గా నిల్వ చేయకపోతే దానిలో చిన్న పురుగులు, దోమలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పసుపు పొడిని తేమ లేని శుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేయడం చాలా ముఖ్యం. పసుపు కేవలం వంటకాలకే పరిమితం కాదు. ఇది అనేక ఆరోగ్య లక్షణాలను కలిగి ఉంది. భారతీయ సంప్రదాయంలో పసుపు పవిత్రతకు చిహ్నంగా భావించబడుతుంది. ఇందులో ఉండే కర్క్యూమిన్ అనే సహజ పదార్థం శరీరానికి శక్తిని ఇస్తుంది.. దెబ్బలు, వాపులను తగ్గిస్తుంది. పసుపులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరాన్ని టాక్సిన్ ల నుండి కాపాడతాయి. ఈ ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే పసుపు పొడిని సరిగ్గా నిల్వ చేయడం తప్పనిసరి. పసుపు పొడిని సురక్షితంగా నిల్వ చేసే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలు.. పసుపు పొడిని గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలలో ఉంచాలి. ముఖ్యంగా గాజు సీసాలు ఉత్తమమైనవి. తేమ లేని ప్రదేశం.. పసుపు పొడి ఉంచే ప్రదేశం పూర్తిగా తేమ లేకుండా.. చలికాలంలో తడి పడే చోటు కాకుండా ఉండాలి. పొడి స్పూన్ వాడకం.. పసుపు పొడిని తీసేందుకు తడి లేని స్పూన్ ఉపయోగించాలి. తడి స్పూన్ వాడితే తేమ చేరి పురుగులు వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న భాగాలుగా నిల్వ.. ఒకేసారి ఎక్కువ పసుపు పొడిని ఒకే డబ్బాలో ఉంచకుండా చిన్న చిన్న భాగాలుగా విడదీసి వాడటానికి వేర్వేరు డబ్బాలలో నిల్వ చేయడం మంచిది. కొత్తగా తీసిన పసుపు కొమ్ముల్లో మట్టితో కలిసిన చెదలు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని కొన్న వెంటనే శుభ్రంగా కడగాలి. ముందుగా ఒక బౌల్ నిండా నీటిలో వేసి బాగా కదిలిస్తూ చక్కగా కడగాలి మట్టి పూర్తిగా తొలగేలా చూడాలి. అనంతరం ఆ పసుపు తడి లేకుండా ఉండేలా స్పాంజ్ గానీ.. శుభ్రమైన కాటన్ గానీ ఉపయోగించి తుడవాలి. తడి పూర్తిగా పోయేంత వరకు వర్షంలో లేదా తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉంచకూడదు. పసుపు పూర్తిగా ఆరిన తర్వాత వాటిని కాగితం టవల్ తో చుట్టాలి. తర్వాత గాలి చొరబడని ఏర్ టైట్ డబ్బాలో వేసి ఫ్రిజ్ లోని కూరగాయల విభాగంలో నిల్వ చేయాలి. అవసరమైతే ఆ తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి జిప్ లాక్ కవర్ లో పెట్టి ఫ్రీజర్ లో కూడా భద్రపరచవచ్చు. ఇలా చేస్తే పసుపు ఎక్కువ రోజులు నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. పసుపు పొడి లాంటి మసాలా పదార్థాలను ఎప్పటికీ నేరుగా ఎండ తగిలే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఎక్కువ వెలుతురు లేదా వేడి ఉన్న ప్రదేశాల్లో ఉంచితే పసుపు తన అసలైన లక్షణాలను కోల్పోతుంది. రంగు మారిపోవచ్చు, దుర్వాసన రావచ్చు. అందుకే పసుపు పొడిని చల్లగా నీడ ఉన్న ప్రదేశంలో ఉంచడం ఉత్తమం. ఈ సూచనలు పాటిస్తే మీరు ఇంట్లో ఉన్న పసుపు పొడిని.. అలాగే తాజా పసుపును నాణ్యత కోల్పోకుండా ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంచుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఇలా నిల్వ చేయడమే ఉత్తమమైన మార్గం.

### డయాబెటిస్‌తో బాధపడుతున్నారా..

# ఈ 6 పానీయాలను అస్సలు తాగకండి..



ఈ మధ్య కాలంలో చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్య ఉన్నవారు కొన్ని పానీయాలను తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో జీవనశైలి మారిపోవడం వల్ల చాలా మంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది డయాబెటిస్. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు చాలా మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. మధుమేహం ఒకసారి వస్తే, అది శరీరాన్ని నెమ్మదిగా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, ఇలాంటి వారు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అంతేకాకుండా, కొన్ని పానీయాలు నివారించాలి. ఎందుకంటే ఇవి ఆరోగ్యంగా కనిపించవచ్చు కానీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, ఈ 6 పానీయాలను అస్సులు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తీపిగా ఉన్న టీ :** రోజూ తాగే టీలో ఎక్కువ చక్కెర కలిపితే అది మధుమేహ ప్రమాదాన్ని పెంచుతుంది. పైగా టీలో ఉండే కెఫిన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిని పెంచే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, హెర్బల్ టీను మాత్రమే తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ :**మధుమేహం ఉన్నవారు కొన్నిసార్లు మద్యం అప్పుడప్పుడు తాగితే ఏం అవుతుందులే అని అనుకుంటారు. కానీ మద్యంలో చక్కెరలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. తరచుగా తాగితే కాలేయం బలహీనమవుతుంది. ఇది రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీసి డయాబెటిస్ రిస్క్‌ను పెంచుతుంది. కాబట్టి, ఆల్కహాల్ పూర్తిగా మానేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.


**ఎనర్జీ డ్రింక్స్ :** ఎనర్జీ డ్రింక్స్ లో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, మధుమేహం ఉన్నవారు వీటిని తీసుకోవడం మంచిది కాదు. సహజ శక్తి కావాలంటే మంచి ఆహారం తీసుకోవడం ఉత్తమం.

**సోడాజి :** డయాబెటిస్ ఉన్న వారికి సోడా ప్రమాదకరం. ఎందుకంటే ఇందులో చక్కెర ఎక్కువగా ఉండేలా తయారు చేస్తారు. రోజూ సోడా తాగితే డయాబెటిస్ పెరిగే ప్రమాదం రెట్టింపు అవుతుంది. దానికంటే కొబ్బరినీరు, తాజా నిమ్మరసం తాగడం మంచిది.

**తీపిగా ఉన్న కాఫీ :** విప్డ్ క్రీమ్, స్వీట్ సిరప్ వేసిన కాఫీలు బయట స్టోర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఇవి రుచిగా ఉంటాయి కానీ ఎక్కువగా తాగితే మధుమేహం, మెటబాలిక్ సింద్రోమ్ వంటి సమస్యలు వస్తాయి. మంచి అలవాటు కోసం, తక్కువ చక్కెర కాఫీని తీసుకోండి.

**పండ్ల రసాలు :** తాజా పండ్ల రసాలు ఆరోగ్యంగా అనిపించవచ్చు కానీ.. వీటిలో ఫైబర్ తక్కువగా, చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. కాబట్టి పండ్ల రసం కంటే నేరుగా తినడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు ఏదైనా తాగే ముందు ఆలోచించాలి. ఆరోగ్యంగా అనిపించిన, తీపిగా ఉండే పదార్థాలను జాగ్రత్తగా తీసుకోవాలి. సరైన జీవనశైలి, సరైన ఆహారం మధుమేహాన్ని పూర్తిగా నియంత్రించవచ్చు.

## ఇలా చేస్తే ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు!



ఎనిమిది గంటలైనా కుర్చీలో కూర్చుని కంప్యూటర్‌పై పనిచేస్తూ ఉంటారు. ఇలా ఎక్కువ సేపు కూర్చోవటం వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. ఈ సమస్యలు రాకుండా ఆఫీసులో కూర్చుని చేసే ‘యోగా’ ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తోంది. అలాంటి యోగాసనాలేమిటో ఏమిటో చూద్దాం...

**విశ్రాంతి కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కూర్చుని పనిచేస్తే ఒక విధమైన అలసట వస్తుంది. ఇది తొలగిపోవటానికి కుర్చీలో కూర్చునే విశ్రాంతి తీసుకొనే ఆసనం ఒకటుంది. కుర్చీలో నడుమును నిటారుగా ఉంచి...అరిచేతులను తొడలపై ఉంచాలి. మూడు నిమిషాలు కళ్లు మూసుకొని దీర్ఘశ్వాసలు తీసుకోవాలి. ఇలా రోజుకు కనీసం రెండు సార్లు చేస్తే అలసట తొలగిపోతుంది.

**నడుము నొప్పి పోవాలంటే :** నడుము నెప్పి పోవాలంటే ముందు ఉన్న డెస్క్‌పై చేతులు ఉంచాలి. తల పైకెత్తి నడుమును ముందుకు వంచాలి. పది సెకన్ల తర్వాత నడమును లోపలికి వంచి తలను డెస్క్ వైపు వచ్చేలా వంచాలి. ఇలా పది సార్లు చేస్తే నడుము నెప్పికి కొంత ఉపశమనం లభిస్తుంది.

**అరచేయి.. మోచేతి నొప్పులు పోవాలంటే :** పిడికిలి బిగించి చేతిని ముందుకు చాపాలి. పిడికిలిని గుండ్రంగా ఎడమవైపునకు.. ఆ తర్వాత కుడివైపునకు తిప్పాలి. ఇలా పది సార్లు చేసిన తర్వాత రెండు చేతులను ముందుకు చాపి అరిచేతి భాగం ముందకు వచ్చేలా వేళ్లను లాక్ చేయాలి. ఇలా చేతులను ముందుకు.. వెనక్కు కదపాలి. ఇలా పది సార్లు చేయాలి. ఈ రెండు ఎక్సర్‌సైజ్‌ల వల్ల చేతుల నెప్పులు తగ్గుతాయి.ద

**తొడ కండరాల కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కదలకుండా కూర్చుంటే తొడ కండరాలు బిగిసుకుపోతాయి. ఈ ఇబ్బందిని తొలగించటానికి కుర్చీలో నిటారుగా కూర్చుని.. ఎడమ కాలి మడమను కుడి కాలి తొడపై పెట్టాలి. ఆ తర్వాత కళ్లు మూసుకొని 7 నుంచి 10 సార్లు దీర్ఘశ్వాసను తీసుకోవాలి. ఇలా చేస్తే తొడ కండరాలపై ఒత్తిడి తొలగిపోతుంది.

# వచ్చే వారం నాలుగు రోజులు మూతపడనున్న బ్యాంకులు

ఆర్థిక లావాదేవీల్లో బ్యాంకుల పాత్ర చాలా కీలకం. ఒకప్పుడు విత్ డ్రా, డిపాజిట్, ట్రాన్స్ ఫర్ చేయడం కోసం బ్యాంకు వెళ్లాల్సి వచ్చింది. కానీ పరిస్థితి మారింది. అంతా డిజిటల్ అయిపోయింది. యూపీఐ చెల్లింపులు పెరిగిపోయాయి. అయినప్పటికీ కొన్ని పనులకు బ్యాంకు వెళ్లాల్సింది. చెక్ వేయడం కోసం బ్యాంకు వెళ్లాల్సిందే. కొన్ని రుణాలు తీసుకోవాలన్నా బ్యాంకు వెళ్లాల్సి ఉంటుంది. వ్యాపారం చేసేవారు రెగ్యులర్ గా బ్యాంకు వెళ్తారు. ఈ నేపథ్యంలో బ్యాంకుల సెలవులు గురించి తెలుసుకోవాలి. కాగా వచ్చే వారం బ్యాంకుల పలు దినాల్లో సెలవులు ఉండనున్నాయి. ఆగస్టు 24 నుంచి 30 వరకు దేశంలోని పలు రాష్ట్రాల్లో బ్యాంకులకు హాలీడేస్ ఉన్నాయి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెలవుల క్యాలెండర్ ప్రకారం ఈ వారంలో ప్రాంతీయ పండుగలు, ప్రత్యేక సందర్భాల కారణంగా కొన్ని రాష్ట్రాల్లో బ్యాంకు శాఖలు సెలవులు ఉంటాయి. వచ్చే వారంలో బ్యాంకులు నాలుగు రోజులు మూతపడనున్నాయి. ఆగస్టు 25 మంగళవారం రోజు మిలాద్-ఉన్-నబీ, మిలాద్-ఇ-షెరీఫ్ సందర్భంగా కేరళ, ఆంధ్రప్రదేశ్‌లో బ్యాంకులకు సెలవు ఉండనుంది. కేరళలో తొలి ఓణం వేడుకల కారణంగానూ బ్యాంకులకు సెలవు ఉండనుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అద్భుత స్కీమ్.. రోజుకు రూ.20 పెట్టుబడితో రూ.లక్ష సొంతం చేసుకోవచ్చు.ఆగస్టు 26 బుధవారం రోజు ఈద్-ఎ-మిలాద్, బరావాఫత్, మిలాద్-ఉన్-నబీ, తిరుఓణం వేడుకల కారణంగా మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్,




తెలంగాణ, మణిపూర్, జమ్మూకశ్మీర్, ఉత్తరప్రదేశ్, కేరళ, ఢిల్లీ, బిహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ప్రకటించారు. ఆగస్టు 28, శుక్రవారం రోజు రక్షా బంధన్ సందర్భంగా గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, రాజస్థాన్, జమ్మూకశ్మీర్, ఉత్తరప్రదేశ్, కేరళ, హిమాచల్‌ప్రదేశ్‌లోని బ్యాంకులకు సెలవు ఉండనుంది. ఆగస్టు 30, ఆదివారం రోజు దేశవ్యాప్తంగా బ్యాంకులకు సాధారణ సెలవుగా ఉంది. కాగా ఆగస్టు 29 శనివారం రోజులు బ్యాంకు ఓపెన్ అయి ఉంటాయి. బ్యాంకులకు సెలవులు ఉన్నప్పటికీ డిజిటల్ లావాదేవీలు కొనసాగుతాయి. ఏటీఎం విత్ డ్రా, డిపాజిట్లు కూడా కొనసాగుతాయని బ్యాంకులు ప్రకటించాయి. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఏటీఎం వంటి సేవలు సాధారణంగా 24 గంటలు పని చేస్తాయి. ఎన్ఈఎఫ్టీ, ఆర్‌టీజీఎస్ వంటి ఆన్‌లైన్ లావాదేవీ సేవలను కూడా వినియోగదారులు ఉపయోగించుకునే అవకాశం ఉంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఐపీఓగా రానున్న ఫ్రీడమ్ ఎడిబుల్ ఆయిల్ కంపెనీ

హైదరాబాద్‌కు చెందిన జెమిని ఎడిబుల్స్ ఫ్యాట్స్ ఇండియా త్వరలో ఐపీఓగా రానుంది. ఆ కంపెనీ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా నిధులు సమీకరించేందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలను దాఖలు చేసింది. ఆగస్టు 21న దాఖలు చేసిన ముసాయిదా రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ప్రకారం.. ఈ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ పూర్తిగా ప్రమోటర్లు,పెట్టుబడిదారుల ద్వారా 4.11 కోట్ల వరకు ఈక్విటీ షేర్ల ఆఫర్-ఫర్-సేల్ రూపంలో ఉండనుంది. ఈ ఖాఖీా కింద ప్రమోటర్లైన అల్కా చౌదరి, గోల్డెన్ అగ్రి ఇంటర్నేషనల్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో పాటు, పెట్టుబడిదారులైన బ్లాక్ రివర్ ఫుడ్ 2 ప్రైవేట్ లిమిటెడ్, ఇన్వెస్ట్‌మెంట్ అండ్ కమర్షియల్ ఎంటర్‌ప్రైజ్ ప్రైవేట్ లిమిటెడ్ తమ షేర్లను విక్రయించనున్నాయి.పతిపాదిత ఫ్రెష్ ఇష్యూ లేనందున ఈ ఐపీఓ ద్వారా కంపెనీకి ఎలాంటి సొమ్ము రాదు. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా సమీకరించిన నిధులు షేర్లను విక్రయించిన వాటాదారులకే వెళ్తాయి. గోల్డెన్ అగ్రి ఇంటర్నేషనల్ ఎంటర్‌ప్రైజెస్ అనేది ప్రపంచంలోని అతిపెద్ద సమీకృత పామాయిల్ వ్యవసాయ వ్యాపార సంస్థలలో ఒకటైన గోల్డెన్ అగ్రి-రిసోర్సెస్ అనుబంధ సంస్థ. బ్లాక్ రివర్ ఫుడ్ 2 ప్రైవేట్ లిమిటెడ్ అనేది ప్రోటెర్రా ఇన్వెస్ట్‌మెంట్ పార్ట్‌నర్స్, బ్లాక్ రివర్ అసెట్ మేనేజ్‌మెంట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఒక వ్యవసాయ నిధి. కాగా ఇన్వెస్ట్‌మెంట్ అండ్ కమర్షియల్ ఎంటర్‌ప్రైజ్ అనేది సింగపూర్‌కు చెందిన ఒక బూటిక్ పెట్టుబడి, కన్సల్టెన్సీ సంస్థ. ఇన్వెస్టర్ల పంట పండించిన లలితా జ్యువెలరీ మార్ట్ షేర్ల లిస్టింగ్.. 32 శాతం ప్రీమియంలో జెమిని ఎడిబుల్స్ ఫ్యాట్స్ ఇండియా వంట నూనెలు, ప్రత్యేక కొవ్వుల వ్యాపారం, ప్రాసెసింగ్, తయారీ చేస్తోంది అలాగే సుగంధ ద్రవ్యాలు మరియు నిత్యావసర ఆహార ఉత్పత్తుల రంగంలోకి కూడా విస్తరిస్తోంది. ఈ కంపెనీ ప్రధాన బ్రాండ్‌లలో ఫ్రీడమ్, బీ-రైట్, ఫస్ట్ క్లాస్ ఉన్నాయి. ఈ సంస్థ దక్షిణ భారతదేశం, తూర్పు భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలలో తన కార్యకలాపాలు కొనసాగిస్తోంది. భారత మార్కెట్లో అతిపెద్ద ప్రాంతీయ బ్రాండెడ్ వంట నూనెల సంస్థలలో ఒకటిగా ఉంది. జెమిని ఎడిబుల్స్ ఫ్యాట్స్ ఇండియా 2026 ఆర్థిక సంవత్సరంలో 18 శాతం మార్కెట్ వాటాతో, ఆదాయం పరంగా బ్రాండెడ్ మార్కెట్లో అతిపెద్ద పొద్దుతిరుగుడు నూనె విక్రయ సంస్థగా కూడా ఉంది. దీనికి 1,600 కంటే ఎక్కువ డిస్ట్రిబ్యూటర్లు, 3 లక్షల రిటైల్ అవుట్‌లెట్‌లు, కీలక మార్కెట్లలో 60కి పైగా దోదాములు ఉన్నాయి 20 25 మధ్య, మొత్తం బ్రాండెడ్ తినదగిన నూనె మార్కెట్ 10.1 శాతం వృద్ధిని నమోదు చేయగా, ౹ఖజ బ్రాండెడ్ ఆదాయం 20.5 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటు పెరిగింది.




ఆర్థిక పరంగా చూస్తే, కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 25లో రూ. 10,755.95 కోట్ల నుం 26లో రూ. 12,650 కోట్లకు పెరిగింది. ఈ కంపెనీ షేర్లను బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ చేయాలని ప్రతిపాదించారు. ఈ ఖ్రూకు మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్, క్యాపిటల్ సర్వీసెస్ సంస్థలు 'బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లు'గా వ్యవహరిస్తున్నాయి. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

## రూ.14 వేల కోట్ల పోర్షే డీల్ అయినా స్టాక్ మార్కెట్లో టీసీఎస్ షేర్లు ఎందుకు కుప్పకూలాయి

భారత ఐటీ రంగానికి అత్యంత కీలకమైన పరిణామంలో.. దేశంలోనే అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ జర్మన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ పోర్షే తో భారీ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. పోర్షే ఏజీతో పాటు దాని కన్సల్టింగ్ అనుబంధ సంస్థ ఎంహెచ్‌పీ తో ఆ1.25 బిలియన్, అంటే సుమారు రూ.14,000 కోట్ల విలువైన ఐదేళ్ల ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో కంపెనీ భవిష్యత్ వ్యాపారంపై ఆశావహ అంచనాలు వ్యక్తమవుతున్నాయిఈ డీల్ కింద పోర్షే సంస్థ తన వాహన ఇంజనీరింగ్, విడిభాగాల తయారీ, రోజువారీ కార్యకలాపాలు, కస్టమర్ అనుభవంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించడంలో టీసీఎస్ తోడ్పడనుంది. ఆటోమోటివ్ రంగంలో సరికొత్త ఏఐ అనువర్తనాలను నిరంతరం అభివృద్ధి చేసేందుకు టీసీఎస్ ఒక ప్రత్యేక ఏఐ మొబిలిటీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనుంది.అయితే ఈ భారీ డీల్ వార్త వచ్చినప్పటికీ టీసీఎస్ షేర్లు మంగళవారం ఇంట్రాడే ట్రేడింగ్‌లో నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఈ భారీ భాగస్వామ్యంలో భాగముగానే.. పోర్షేకు చెందిన ఐటీ, బిజినెస్ కన్సల్టింగ్ అనుబంధ సంస్థ 'ఎంహెచ్‌పీ' ని 320 మిలియన్ యూరోలకు (సుమారు రూ. 2,950 కోట్లు) టీసీఎస్ పూర్తిగా కొనుగోలు చేయనుంది. దాదాపు 30 ఏళ్ల చరిత్ర.. 4,500 మందికి పైగా సిబ్బంది ఉన్న ఎంహెచ్‌పీని స్వాధీనం చేసుకోవడం ద్వారా రొమేనియా, యూకే, యూఎస్, మెక్సికో, భారత్‌లలోని దాని నెట్‌వర్క్ అంతా టీసీఎస్ పరమవుతుంది. జర్మన్ ఆటోమొబైల్ రష్యా, యూరప్ ఐటీ మార్కెట్లలో తన పట్టును బలపరచుకోవడానికి టీసీఎస్‌కు ఇది వ్యూహాత్మకంగా ఎంతగానో ఉపయోగపడుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉద్యోగులకు అలర్ట్.. ఢిల్లీ క్యాంపస్ ఉద్యోగులు కొత్త కార్యాలయం నుంచి పనిచేయాలని ఆదేశాలు..కారణం ఏంటంటే.. అయితే ఇంతటి భారీ ఒప్పందం వెలువడినప్పటికీ స్టాక్ మార్కెట్లో మాత్రం టీసీఎస్ షేర్లు లాభాలను నమోదు చేయలేకపోయాయి. మంగళవారం నాటి ప్రారంభ ట్రేడింగ్‌లో బీఎస్ఈలో టీసీఎస్ షేరు 0.38% క్షీణించి రూ. 2,274.40 వద్ద నిలిచింది. ఒక దశలో ఇది రూ. 2,269.05 కనిష్ట స్థాయికి పడిపోయింది. మార్కెట్లో ఈ విధమైన ప్రతికూలతకు ప్రధాన కారణం ఎంహెచ్‌పీ కొనుగోలు వల్ల రాబోయే త్రైమాసికాలలో టీసీఎస్ మార్జిన్లపై పడే తీవ్ర ఒత్తిడేనని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ ఎమ్‌కే గ్లోబల్ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. ఎంహెచ్‌పీ విలీనం, ఉద్యోగుల నిర్వహణ, సంబంధిత విలీన ఖర్చుల కారణంగా మొదటి సంవత్సరంలో టీసీఎస్ ఆపరేటింగ్ మార్జిన్లపై 0.50 శాతం నుండి 0.60 శాతం వరకు ప్రతికూల ప్రభావం పడనుంది. అంతేకాకుండా కంపెనీ ఒక్కో షేరుపై వచ్చే ఆదాయం కూడా స్వల్పకాలంలో మందగించే అవకాశం ఉంది. ఈ స్వల్పకాలిక వ్యయాల గురించిన భయాలే పెట్టుబడిదారులను అమ్మకాల వైపు నడిపించాయి. అయినప్పటికీ సుదీర్ఘ కాలవ్యవధిలో ఈ ఒప్పందం కంపెనీ ఆదాయాన్ని గణనీయంగా పెంచుతుందని బ్రోకరేజ్ సంస్థలు విశ్వాసం వ్యక్తం




చేస్తున్నాయి. ఎంహెచ్‌పీ విలీనం పూర్తయిన తర్వాత టీసీఎస్ మొత్తం వార్షిక రాబడికి అదనంగా 2.8 శాతం నుండి 3 శాతం వరకు ఆదాయం జతకూరుతుంది. ఫలితంగా ఎమ్‌కే గ్లోబల్.. టీసీఎస్ షేరుకు రూ. 2,600 టార్గెట్ ధరను ఖరారు చేయగా (సుమారు 14% లాభం), నువామా ఇన్స్టిట్యూషనల్ మరింత ఆశాజనకంగా రూ. 3,000 టార్గెట్ ధరతో 'బై' రేటింగ్‌ను ఇచ్చింది (సుమారు 32% అప్‌సైడ్). ప్రారంభంలో లాభాల శాతంలో కొంత హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, పోర్షేతో కుదిరిన ఈ డీల్ గ్లోబల్ ఏఐ రేసులో టీసీఎస్‌ను అగ్రస్థానంలో నిలబెడుతుందని టెక్ రంగ నిపుణులు భావిస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# భారీగా పెరిగిన ఉల్లి ధర.. కిలో రూ.65...

ఉల్లి ధర ఘాటెక్కింది. గత నెల రోజుల్లో ఉల్లి ధర భారీగా పెరిగింది. అధికారిక లక్కల ప్రకారం ఉల్లి సగటు చిల్లర ధర కిలోకు సుమారు రూ. 42కి పెరిగింది. ఇది ఏడాది క్రితంతో పోలిస్తే దాదాపు 45 శాతం ఎక్కువ. ఇక నెల రోజుల క్రితంతో పోలిస్తే సుమారు 19 శాతం అధికం. ఉల్లి ధరలు తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ రోజు (ఆగస్టు 24) నుంచి నాసిక్ నుంచి ఢిల్లీ, చెన్నై, కొచ్చి, గౌహతి వంటి ప్రధాన వినియోగ కేంద్రాలకు ఉల్లిపాయలను తీసుకువెళ్లే ప్రత్యేక రైళ్లను నడపడం ప్రారంభించింది. ఈ సర్వీసుకు 'కాండా ఎక్స్‌ప్రెస్' అని పేరు పెట్టారు. సరఫరా అందుబాటులో ఉన్న ప్రాంతాల నుంచి ధరలు విపరీతంగా పెరిగిన నగరాలకు ఉల్లిపాయలను తరలించడమే దీని ఉద్దేశం. ఉల్లి ఉత్పత్తి తగ్గడం, సరఫరా కొరత ఏర్పడటంతో ధరలు పెరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. కొన్ని ప్రధాన నగరాల్లో ఉల్లి ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయి. ఢిల్లీలో కిలో ధర సుమారు రూ. 65 ఉండగా, చెన్నైలో సుమారు రూ. 58గా ఉన్నట్లు సమాచారం. ఇక హైదరాబాద్ లో కిలో ఉల్లి రూ.45 నుంచి రూ.50 వరకు పలుకుతుంది. ఉల్లి దాదాపు అన్ని కూరల్లో వేస్తారు. దీని వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఉల్లి దాదాపు ప్రతిరోజూ ఉపయోగిస్తారు. ఇతర నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నప్పుడు, ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అవినీతి అనకొండ శ్రీనివాస్ రెడ్డి.. రూ.100 కోట్ల అక్రమాస్తులు.అందువల్ల ధరల పెరుగుదల తీవ్రతరం కాకముందే సరఫరాలను మెరుగుపరచాలని ప్రభుత్వం చూస్తోంది. అందుకే బఫర్ నిల్వలు విడుదల చేస్తోంది. కేంద్రం తన



బఫర్ నిల్వల నుంచి ఉల్లి మార్కెట్లోకి విడుదల చేయాలని కూడా చూస్తోంది. నివేదికల ప్రకారం చిల్లర ధరలను తగ్గించడానికి ప్రభుత్వం ఈ నిల్వలను విడుదల చేయడం ప్రారంభించవచ్చు. ధరలు అకస్మాత్తుగా పెరిగినప్పుడు ఒక ఆసరాగా పనిచేయడానికే బఫర్ నిల్వ ఉంచుతారు. కొత్త సరఫరాలు వచ్చే వరకు వేచి ఉండకుండా, కొరతను ఎదుర్కొంటున్న మార్కెట్లలోకి ప్రభుత్వం నిల్వ ఉన్న ఉల్లిపాయలను విడుదల చేస్తారు. బఫర్ కోసం సేకరణను కూడా కేంద్రం బలోపేతం చేస్తోంది. జూలైలో ఉల్లిపాయల సేకరణ ధరను క్వింటాల్‌కు రూ. 1,875 నుంచి రూ. 2,125కు, అంటే 13 శాతం పెంచింది. ఈ చర్య బఫర్ సేకరణకు మద్దతు ఇస్తూనే రైతులకు మెరుగైన రాబడిని ఇస్తుందని ప్రభుత్వం తెలిపింది.

ఉల్లిపాయల ధరలు ఎక్కువగా ఉన్న నగరాల్లో సరఫరా ఒత్తిడిని తగ్గించడమే తక్షణ లక్ష్యమని కేంద్ర అధికారులు చెబుతున్నారు. ఉత్పత్తి ప్రాంతాల నుంచి వినియోగ మార్కెట్లకు ఎక్కువ పరిమాణంలో ఉల్లి తరలించడానికి రైలు రవాణా ఉపయోగపడనుంది. ఉల్లితో పాటు వంట నూనెల ధరలు కూడా అధికంగానే ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

## ముగిసిన మూడో రోజు ఆట.. లంక పోరాడినా భారత్‌దే ఆధిపత్యం

**అజేయంగా 84 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేస్తున్న సోనాల్ దినూశ మూడో రోజు ఆట ముగిసేసరికి శ్రీలంక స్కోరు 265/8 ప్రస్తుతం 238 పరుగుల భారీ ఆధిక్యంలో టీమిండియా**

**వర్షం, వెలుతురులేమి కారణంగా ముందుగానే ముగిసిన ఆట**



భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక గట్టిగా పోరాడుతున్నప్పటికీ, టీమిండియా పట్టు బిగించింది. కొలంబోలోని సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది. వర్షం, వెలుతురులేమి కారణంగా ఆటను ముందుగానే నిలిపివేశారు. ప్రస్తుతం భారత్ ఇంకా 238 పరుగుల భారీ ఆధిక్యంలో ఉండి మ్యాచ్‌పై పూర్తి నియంత్రణతో ఉంది.మూడో రోజు ఆటలో శ్రీలంక బ్యాటర్ సోనాల్ దినూశ అద్భుత బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ 135 బంతుల్లో 84 పరుగులతో అజేయంగా నిలిచాడు. భారత స్పిన్నర్లపై స్వీప్ షాట్లను సమర్థంగా ఆడుతూ ఒంటరి పోరాటం చేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను ఒక అరుదైన ఘనత సాధించాడు. భారత్‌పై తన తొలి మూడు టెస్ట్ ఇన్నింగ్స్‌లలో వరుసగా మూడు 50ం స్కోర్లు సాధించిన రెండో శ్రీలంక బ్యాటర్‌గా (దులీప్ మెండిస్ తర్వాత) రికార్డు సృష్టించాడు.అతనికి కేశర నువంత (18) నుంచి కొంత సహకారం లభించింది. అయితే, వీరి భాగస్వామ్యాన్ని భారత యువ స్పిన్నర్ మానవ్ సుతార్ విడదీశాడు. సుతార్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించిన నువంత, మిడ్-ఆఫ్‌లో సారాంశ్ జైన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ, మానవ్ సుతార్ అద్భుతంగా రాణించి చెరో మూడు వికెట్లు పడగొట్టగా, రవీంద్ర జడేజా ఒక వికెట్ తీశాడు.మూడో రోజు చివరి సెషన్‌లో రెండో కొత్త బంతి అందుబాటులోకి రావడంతో శ్రీలంక ఇన్నింగ్స్‌ను త్వరగా ముగించాలని భారత్ భావించింది. కానీ, వెలుతురు తగ్గడంతో స్పిన్నర్లతోనే బౌలింగ్ కొనసాగించాల్సి వచ్చింది. సాయంత్రం 5 గంటల సమయంలో వర్షం ప్రారంభమవడంతో అంపైర్లు ఆటను నిలిపివేశారు. ఆ తర్వాత వాతావరణం అనుకూలించకపోవడంతో 5:15 గంటలకు మూడో రోజు ఆట ముగిసినట్లు ప్రకటించారు.ఆట ముగిసే సమయానికి దినూశ 84 పరుగులతో, లహిరు కుమార 8 పరుగులతో క్రీజులో ఉన్నారు. శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో భారత్ స్కోరు (503/9 డిక్లేర్డ్)కు ఇంకా 238 పరుగులు వెనుకబడి ఉంది. కేవలం రెండు వికెట్లు మాత్రమే చేతిలో ఉన్నందున, నాలుగో రోజు శ్రీలంక ఇన్నింగ్స్‌ను త్వరగా ముగించి, మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించాలని టీమిండియా భావిస్తోంది.

## శ్రీలంక స్టార్ బౌలర్ ను మందలించిన ఐసీసీ.. ఒక డీమెరిట్ పాయింట్

**ఔటైన కోపంలో అసహనం.. లంక స్పిన్నర్ జయసూర్యపై ఐసీసీ చర్యలు**

**క్రికెట్ పరికరాలను దుర్వినియోగం చేసినందుకు అధికారిక మందలింపు, డీమెరిట్ పాయింట్**


**భారత బ్యాటర్ యశస్వి జైస్వాల్, లంక పేసర్ అసిత్ ఫెర్నాండో మధ్య ఘర్షణ**



భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య తన ప్రవర్తనతో వివాదంలో చిక్కుకున్నాడు. ఔటైన తర్వాత ఆగ్రహంతో ప్రవర్తించినందుకు అతడిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చర్యలు తీసుకుంది. అతడిని అధికారికంగా మందలించడంతో పాటు, ఒక డీమెరిట్ పాయింట్‌ను ఖాతాలో చేర్చింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2ను జయసూర్య ఉల్లంఘించినట్లు ఐసీసీ నిర్ధారించింది. అంతర్జాతీయ మ్యాచ్ సందర్భంగా క్రికెట్ పరికరాలను, మైదానంలోని వస్తువులను దుర్వినియోగం చేయడం ఈ నిబంధన కిందకు వస్తుంది.సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నైట్‌వాచ్‌మన్‌గా బ్యాటింగ్‌కు వచ్చిన జయసూర్య, భారత యువ స్పిన్నర్ మానవ్ సుతార్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అంపైర్ నిర్ణయంపై తీవ్ర నిరాశకు గురైన అతను, పెవిలియన్‌కు వెళుతూ బౌండరీ లైన్ వద్ద ఉన్న వెడ్జెస్‌ను బ్యాట్‌తో కొట్టాడు. డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లాక గ్లోవ్స్‌ను కూడా కోపంగా విసిరేశాడు. భారత్ 503/9 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసిన తర్వాత, రెండో రోజు చివరి మూడు ఓవర్లలోనే శ్రీలంక రెండు వికెట్లు కోల్పోయి 8/2తో కష్టాల్లో పడింది. ఈ ఒత్తిడి కూడా అతని ప్రవర్తనకు కారణంగా భావిస్తున్నారు. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ ప్రతిపాదించిన శిక్షను జయసూర్య అంగీకరించడంతో, అధికారిక విచారణ అవసరం రాలేదు.కాగా, ఈ మ్యాచ్‌లో ఐసీసీ చర్యలకు గురైన ఏకైక ఆటగాడు జయసూర్య మాత్రమే కాదు. భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్, శ్రీలంక పేసర్ అసిత్ ఫెర్నాండో మధ్య జరిగిన ఘర్షణపై కూడా ఐసీసీ కఠినంగా వ్యవహరించింది. ఇద్దరి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు, చెరో డీమెరిట్ పాయింట్‌ను కేటాయించింది. మ్యాచ్ 17వ ఓవర్‌లో ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. పెవిలియన్‌కు వెళుతున్న జైస్వాల్‌ను ఉద్దేశించి ఫెర్నాండో ఏదో అనడంతో, అతను వెనక్కి తిరిగి వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఇద్దరూ ఒకరినొకరు నెట్టుకుంటూ తలలతో ఢీకొట్టుకున్నారు.ఐసీసీ నియమావళిలోని ఆర్టికల్ 2.12 ప్రకారం "సహచర ఆటగాళ్లు లేదా ఇతర వ్యక్తులతో అనుచితంగా భౌతికంగా ప్రవర్తించడం" కింద వీరిపై చర్యలు తీసుకున్నారు. జయసూర్య మాదిరిగానే వీరిద్దరూ కూడా తమ తప్పును అంగీకరించడంతో విచారణ జరగలేదు. గత 24 నెలల్లో వీరిద్దరి ఖాతాలో ఎలాంటి డీమెరిట్ పాయింట్లు లేవని ఐసీసీ పేర్కొంది.

## బౌలర్‌గానూ వైభవ్ సూర్యవంశీ అదుర్స్.. ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు

**దులీప్ ట్రోఫీ అరంగేట్రంలో వైభవ్ 8 పరుగులకే ఔట్ కేవలం ఆరు బంతులే ఎదుర్కొన్న యువ బ్యాటర్ రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేసిన వైభవ్ ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసిన వైనం**



వైభవ్ సూర్యవంశీ అంటే బ్యాట్‌తో విధ్వంసమే గుర్తుకొస్తుంది. కానీ, ఈసారి బంతితోనూ అదరగొట్టాడు. నాలుగు బంతుల వ్యవధిలోనే రెండు వికెట్లు తీసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. బ్యాట్‌తో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా.. దులీప్ ట్రోఫీ అరంగేట్రంలో బంతితో మాత్రం తనలోని కొత్త టాలెంట్‌ను బయటపెట్టాడు.నార్త్ ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న క్వార్టర్ ఫైనల్‌లో ఈస్ట్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 467 పరుగులు చేసింది. సుదీప్ కుమార్ ఘరామి 146, షాబాజ్ అహ్మద్ 167 పరుగులతో రాణించారు. అనంతరం నార్త్ ఈస్ట్ జోన్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 111 పరుగులకే కట్టడి చేసిన ఈస్ట్ జోన్ ఫాలోఆన్ విధించింది.రెండో ఇన్నింగ్స్‌లోనూ నార్త్ ఈస్ట్ జోన్ బ్యాటర్లు తడబడ్డారు. 90 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోయింది. వైభవ్ సూర్యవంశీ తన ఎడమచేతి స్పిన్‌తో ఒకే ఓవర్లో రెండు వికెట్లు పడగొట్టాడు.జట్టు తరఫున అత్యధికంగా 25 పరుగులు చేసిన కిషన్ లింగ్‌డో, 4 పరుగులు చేసిన ఇమ్లివాటి లెమ్తూర్‌ను వైభవ్ పెవిలియన్‌కు పంపాడు. ఆ రెండు వికెట్లు కూడా అతడికి క్యాచ్‌ల రూపంలో దక్కడం విశేషం. దీంతో వైభవ్‌కు ఒకే ఓవర్లో 'డబుల్ డిలైట్' దక్కిందని బీసీసీఐ సోషల్ మీడియాలో ప్రశంసించింది.ఉమరోవైపు వైభవ్ జెర్సీ నంబర్‌పైనా ఆసక్తికర చర్చ సాగింది. అతడి జెర్సీ నంబర్‌లో కొంత భాగాన్ని టేప్‌తో కప్పి ఉంచారు. దీంతో కేవలం '3' మాత్రమే కనిపించింది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున కూడా వైభవ్ '3' నంబర్ జెర్సీ ధరిస్తాడు. జెర్సీపై ముద్రణలో లోపం వల్లే మిగిలిన సంఖ్యను టేప్‌తో కప్పి ఉండొచ్చని భావిస్తున్నారు.



## రవితేజ, దిల్‌రాజుల మూవీ #SVn64 త్వరలో టైటిల్ అనౌన్స్‌మెంట్

'ఇరుముడి' సంచలన బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్న మాస్ మహారాజా రవితేజ, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు సిద్ధమయ్యారు. దర్శకుడు హసిత్ గోలితో కలిసి రవితేజ ఓ హార్డ్‌కోర్ ఎంటర్‌టైనర్ చేయనున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవితేజ, హసిత్ గోలి, ఎస్వీసీ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. తన ఎనర్జీ, కామెడీ టైమింగ్‌తో కమర్షియల్ ఎంటర్‌టైనర్లను రవితేజ మరో స్థాయికి తీసుకెళ్తే.. వైవిధ్యమైన కథలు, హ్యూమర్ తో హసిత్ గోలి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఇద్దరి కలయికలో రాబోతున్న సినిమా అంచనాలు పెంచింది. తాజాగా సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. చూఎఅ64 సంక్రాంతి కానుకగా 2027 జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. దీంతో వచ్చే సంక్రాంతికి రవితేజ నుంచి ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను అలరించనుంది.హసిత్ గోలి రూపొందించనున్న ఈ కామెడీ డ్రివెన్ కాన్సెప్ట్‌లో రవితేజ సరికొత్తగా కనిపించబోతున్నారు.

# ఘనంగా “చిరంజీవి” మూవీ ప్రీ రిలీజ్



కికు యనమల, కశిష్ ఖాన్ జంటగా నటిస్తున్న సినిమా “చిరంజీవి”. ఈ చిత్రంలో ఈశ్వరి రావు, తనికెళ్ల భరణి, శ్రీకాంత్ భరత్, వైవా రాఘవ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను కికు ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై దీప్తి నడిమింటి నిర్మిస్తున్నారు. శుభ సాయి వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు. “చిరంజీవి” సినిమా ఈ నెల 28న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ యష్ మిట్టల్ మాట్లాడుతూ - మా కికు “చిరంజీవి” సినిమా సరికొత్త కంటెంట్ తో మీ ముందుకు రాబోతోంది. ఈ నెల 28న థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు కొరియోగ్రాఫర్ గోవింద్ మాట్లాడుతూ - ఈ సినిమా నాకొక పెద్ద అవకాశంగా భావిస్తున్నా. ఈ చిత్రంలో డిఫరెంట్ కాన్సెప్ట్ తో సాంగ్ కొరియోగ్రాఫ్ చేశాం. సినిమా ఒక యూనిక్ కాన్సెప్ట్ తో మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు. డీవోపీ రామకృష్ణ మాట్లాడుతూ - కికు “చిరంజీవి” సినిమాను ప్రేక్షకులు సీట్ ఎడ్జ్ లో కూర్చుని చూస్తారు. అంత థ్రిల్లింగ్ గా సినిమా మొత్తం ఉంటుంది. ఈ చిత్రానికి మీ సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు. యాక్టర్ గిరీష్ మాట్లాడుతూ - ఈ సినిమా ఫస్ట్ ఫ్రేమ్ నుంచి చివరి ఫ్రేమ్ వరకు మిమ్మల్ని ఎంగేజ్ చేస్తుంది. ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి చూడు అన్నట్లు సినిమా తీసి చూడు అని చెప్పాలి. ఈ సినిమా కోసం కికు చాలా కష్టపడ్డాడు. ఆయన కష్టానికి ఫలితంగా మంచి విజయం దక్కాలని కోరుకుంటున్నా. అన్నారు. యాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ - ఈ నెల 28న మా సినిమా రిలీజ్ కు వస్తోంది. తెలుగు ఆడియెన్స్ తెలుగు సినిమాలను చూసేందుకు ప్రాధాన్యత ఇస్తారని భావిస్తున్నా. ఈ చిత్రానికి కికు అన్నీ తానై చూసుకున్నాడు. కొత్తదనం నిండిన సినిమాగా కికు “చిరంజీవి” మీ అందరినీ ఆకట్టుకుంటుంది. అన్నారు. ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ మాట్లాడుతూ - ఈ సినిమా మొదటి నుంచి చివరి వరకు ఒక్క నిమిషం కూడా మీరు చూపు తిప్పుకోకుండా ఎంగేజ్ చేసేలా ఉంటుంది. కికు, దీప్తి, డైరెక్టర్ శుభ గారు మొదటి నుంచి సినిమాను నమ్మారు. సినిమా కోసం కష్టపడుతున్నారు. ఇప్పటికీ అదే నమ్మకంతో ప్రమోషన్స్ చేస్తున్నారు. వాళ్ల నమ్మకం థియేటర్స్ లో నిజం కావాలి. ఈ సినిమా మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు. జుబేదా అలీ మాట్లాడుతూ - ఈ సినిమా ట్రైలర్ చూసినప్పుడు కికులో ఒక హీరోతో పాటు ఒక విలన్, ఒక కమెడియన్ కనిపించారు. ఈ చిత్ర కథ ఎలా ఉంటుందో నాకు తెలియదు గానీ ట్రైలర్ తో ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. ఈ సినిమా కోసం హీరో కికు, ప్రొడ్యూసర్ దీప్తి చాలా కష్టపడ్డారు. వాళ్లకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలి. అన్నారు. యాక్టర్ శ్రీకాంత్ అయ్యంగార్ మాట్లాడుతూ - చిన్న సినిమాను ప్రతి ఒక్కరూ సపోర్ట్ చేయాలి. ఓటీటీలో కాకుండా థియేటర్స్ లో ఈ సినిమాను చూడమని కోరుతున్నా. కికు, దీప్తి ఈ చిత్రాన్ని ఇష్టపడి కష్టపడి చేశారు. ఇలాంటి వాళ్లను సపోర్ట్ చేస్తే మరిన్ని మంచి చిత్రాలు చేస్తారు. అన్నారు. ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ - ఇటీవల థియేటర్స్ కు ప్రేక్షకులు బాగా వస్తున్నారు. చిన్న చిత్రాలు ఆదరణ పొందుతున్నాయి. కికు, దీప్తి ఎన్నో అడ్డంకులు దాటుకుని తమ సినిమాను రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను కూడా మీరు సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ శుభ సాయి వెంకట్ మాట్లాడుతూ - మా సినిమాకు వచ్చిన ఇబ్బందులు సాల్వ్ అయ్యేలా ప్రొడ్యూసర్ కౌన్సిల్ తరుపున మా ప్రసన్న గారు సహకారం అందించారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ కథలో ఒక డేరింగ్ రిస్కీ ఎలిమెంట్ ఉంది. అది ట్రైలర్ లో చూపించలేదు. అలాంటి రిస్కీ పాయింట్ ను నమ్మి మా ప్రొడ్యూసర్స్ సినిమా చేశారు. కథను నమ్మి నిలబడ్డారు. వారి కోసం మా మూవీ హిట్ కావాలి. ఈ నెల 28న మీరు ఇచ్చే రెస్పాన్స్ కోసం వెయిట్ చేస్తున్నాం. అన్నారు. ప్రొడ్యూసర్ దీప్తి నడిమింటి మాట్లాడుతూ - ఒక మంచి సినిమా చేశామనే నమ్మకంతో మేమంతా ఉన్నాం. సినిమా కంటెంట్ మీద నమ్మకంతో ఈ నెల 28న ధైర్యంగా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాం. మీరు థియేటర్స్ కు రండి ఎక్కడా డిజప్పాయింట్ అవరు. ప్రొడ్యూసర్స్ గా నా గ్యారెంటీ అది. ఈ సినిమాలో హీరోయిన్ రోల్ కు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆమె మా మూవీ ప్రమోషన్స్ కి రాకపోవడం బాధాకరం. ప్రొడ్యూసర్ కౌన్సిల్ నుంచి మాకు సహకారం అందించిన ప్రసన్నకుమార్ గారికి, సినిమా మేకింగ్ టైమ్ లో సపోర్ట్ చేసిన ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. అన్నారు. హీరో కికు యనమల మాట్లాడుతూ - మా సినిమా ఈవెంట్ కోసం టైమ్ కేటాయించి మా కోసం వచ్చిన అతిథులకు థ్యాంక్స్ చెబుతున్నాం. మా చిత్రంలో అవకాశాన్ని ముఖ్యమని భావించి పనిచేసి ఇప్పుడు ప్రమోషన్స్ కు కూడా రాని వాళ్లను చూస్తుంటే బాధగా ఉంది. మా సినిమా ప్రమోషన్ ను ఏపీలోని పలు ప్రాంతాల్లో చేశాను. అక్కడ రెస్పాన్స్ చాలా బాగా వచ్చింది. హైదరాబాద్ లో ఒక కాలేజ్ వాళ్లు మాత్రం ఈవెంట్ కు పర్మిషన్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. దాంతో మాకు సమయం వృథా అయ్యింది. కొన్ని థియేటర్స్ లో మా సినిమా ఫ్లెక్సీలను తీసేసి మరో పెద్ద సినిమా ఫ్లెక్సీలు పెడుతున్నారు. అది డబ్బింగ్ మూవీ. ఆ సినిమాకు ప్రాధాన్యత ఇవ్వండి తప్పు లేదు కానీ మన స్ట్రైట్ తెలుగు సినిమాను ఎందుకు సపోర్ట్ చేయరు అని అడుగుతున్నా. మన సినిమాలకు పక్క రాష్ట్రాల్లో ప్రాధాన్యత ఇవ్వరు, సపోర్ట్ చేయరు. ఇక్కడ తెలుగులో కూడా తెలుగు సినిమాకు సహకరించకుంటే ఎలా. ఎవరు సపోర్ట్ చేయకున్నా మేము భయపడము. మా కంటెంట్ మీద నమ్మకం ఉంది. తమ సినిమాల మీద నమ్మకం ఉన్న కొత్త వాళ్లు ఎవరైనా భయపడకుండా ఇండస్ట్రీకి రండి. మీ కంటెంట్ మిమ్మల్ని నిలబెడుతున్నా. ప్రసన్న గారు, ఛోటా కె ప్రసాద్ లాంటి వాళ్లు మా సినిమాకు ఎంతో సహకారం అందించారు.

# "ఇడుపు కాయితం" మూవీ నుంచి 'శ్రీలత సాంగ్' ప్రోమో రిలీజ్

ప్రముఖ యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్, జీనియస్ డైరెక్టర్ సుకుమార్ తమ బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై ప్రియదర్శి హీరోగా నిర్మిస్తున్న సినిమా “ఇడుపు కాయితం”. ఈ సినిమాలో తెలంగాణ ఫోక్ సాంగ్స్ ద్వారా పేరు తెచ్చుకున్న నటి నాగదుర్గ హీరోయిన్ గా నటిస్తోంది. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో ఎంటర్ టైనింగ్ డ్రామాగా “ఇడుపు కాయితం” సినిమాను యువ దర్శకుడు వంశీరెడ్డి దొండపాటి రూపొందిస్తున్నారు.

ఈ రోజు హీరో ప్రియదర్శి పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయనకు బర్త్ డే విశెస్ తెలియజేస్తూ “ఇడుపు కాయితం” సినిమా నుంచి 'శ్రీలత సాంగ్..' ప్రోమో రిలీజ్ చేశారు. కొత్తగా పెళ్లయిన జంట శ్రీలత, శ్రీనివాస్ మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ గా ఈ పాటను చిత్రీకరించారు. ఈ సాంగ్ ప్రోమో ఎలా ఉందో చూస్తే - 'ఓ శ్రీలత శ్రీలత శ్రీలత నువ్వు సిన్నబోకే నా శ్రీలత, ఓ శ్రీలత శ్రీలత శ్రీలత నువ్వు సిన్నబోకే నా శ్రీలత, శ్రీలత శ్రీలత శ్రీలత ఈ శ్రీనివాసుడే నీ జత' అని ఆకట్టుకునేలా సాగుతుంది. త్వరలో ఈ పాట ఫుల్ వెర్షన్ రిలీజ్ చేయనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మంచి మెలొడీ ట్యూన్ తో ఈ పాటను బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు.

"ఇడుపు కాయితం" సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాను డిసెంబర్ ఫస్ట్ వీక్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో దర్శక నిర్మాతలు షేర్ చేసుకోనున్నారు.

నటీనటులు - ప్రియదర్శి, నాగదుర్గ, శివజ్యోతి (తీన్మార్ సావిత్రి), సుజాత (జోర్దార్), చంద్రవ్వ, మౌనిక రెడ్డి, రచ్చరవి, బిత్తిరి సత్తి, అభయ్ బేతిగంటి, మైమ్ మధు, తదితరులు





# “ఫాదర్” సినిమా టీజర్ రిలీజ్

డార్లింగ్ కృష్ణ, ప్రకాష్ రాజ్, అమృత అయ్యంగార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా “ఫాదర్”. ఈ చిత్రాన్ని ఆర్ సి స్టూడియోస్ బ్యానర్ పై ఆర్ చంద్రు, యమున చంద్రశేఖర్, ఆనంద్ పండిట్ నిర్మిస్తున్నారు. రాజమోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఫాదర్, సన్ బాండింగ్ నేపథ్యంగా సాగే ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా కథతో తెరకెక్కిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ పాన్ ఇండియా థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు “ఫాదర్” సినిమా టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. "ఫాదర్" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే - తండ్రి( ప్రకాష్ రాజ్ )ని దేవుడిలా కొలిచే కొడుకు కృష్ణ (డార్లింగ్ కృష్ణ). మళ్లీ జన్మంటూ ఉంటే కృష్ణకు తండ్రిగా పుట్టాలని కోరుకునేంత ప్రేమను గుండెల నిండా నింపుకుంటాడు తండ్రి. అంతగా ప్రేమించిన కొడుకును వదిలి తండ్రి దూరంగా వెళ్లిపోవాలనుకుంటాడు. ఈ ఎడబాటుకు కారణం ఏంటి, కొడుకును వదిలి తండ్రి ఎందుకు దూరంగా వెళ్లిపోవాలని అనుకున్నాడు వంటి అంశాలతో “ఫాదర్” సినిమా టీజర్ ఆసక్తికరంగా సాగింది. గగనపు సూర్యుడే, వెలుగుల చంద్రుడే, ధరణికి దేవుడే నాన్నా...అంటూ వచ్చిన బీజీఎం సాంగ్ హార్ట్ టచింగ్ గా ఉంది. ఫాదర్, సన్ రిలేషన్ నేపథ్యంగా ఒక బ్యూటిఫుల్ ఎమోషనల్ ఫ్యామిలీ మూవీ చూడబోతున్నామనే ఇంప్రెషన్ ను ఈ టీజర్ కలిగిస్తోంది. నటీనటులు - డార్లింగ్ కృష్ణ, ప్రకాష్ రాజ్, అమృత అయ్యంగార్, నాగభూషణ ఎన్ ఎస్, రమేష్ ఇందిర, అవినాష్, హ్వాన్నవల్లి కృష్ణ, గగన్ బిఎ, తదితరులు

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314